# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 152 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -10- జూన్ - 2025


## అతి త్వరలో భారత్‌కు స్టార్‌లింక్

8 టెలికాం సిగ్నల్స్ అందని మారుమూల గ్రామాలు,

8 కొండ ప్రాంతాల్లో కూడా స్టార్ లింక్ సర్వీసులు

8 600 జిబిపియస్ నుంచి 700 జిబిపియస్ బ్యాండ్‌విడ్త్‌ను అందించాలని యోచన

8 ఎంపిక చేసిన ఆసియా దేశాలలో స్టార్‌లింక్ శాటిలైట్ డేటా సర్వీసులు

8 మార్కెట్‌ను బట్టి రూ. 4వేల నుంచి రూ.6వేల మధ్య బేస్ ప్లాన్




## అమెరికాలో హింసాత్మక నిరసనలు

కార్లు ఎక్కడికక్కడ తగలబెట్టబడ్డాయి

వలస విధానానికి వ్యతిరేకంగా అమెరికాలోని అనేక ప్రాంతాల్లో హింసాత్మక నిరసనలు

కార్లకు నిప్పు పెట్టడం ద్వారా నిరసనకారులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం

ట్రంప్ ప్రభుత్వం కాలిఫోర్నియా నేషనల్ గార్డ్ సైనికుల మోహరిం




## మంత్రులకు శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ కసరత్తు

- హైకమాండ్‌తో సీఎం సంప్రదింపులు
- కొత్త మంత్రులకు శాఖలు కేటాయింపుపై పార్టీలో విస్తృతంగా చర్చ
- మంత్రుల శాఖల మార్పులు, చేర్పులు కూడా జరగవచ్చనే ప్రచారం
- ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో సీఎం సమావేశమై చర్చించిన తర్వాతే నిర్ణయం




రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై ఎప్పటి నుంచో నెలకొన్న ఉత్కంఠకు నిన్నటితో తెరపడింది. ఇప్పుడు మంత్రులకు శాఖలు కేటాయింపు, శాఖల మార్పుల, చేర్పులపైనే పార్టీలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పెద్దలతో సమావేశమై చర్చించిన తరువాత హైకమాండ్ ఇచ్చే సల హాలు, సూచనలతో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై కసరత్తు : మంత్రుల శాఖల మార్పులు -చేర్పులు, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై ఈ రాత్రికి లేదా మంగళవారం స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రులకు సంబం ధించి పూర్తి వివరాలతో మధ్యాహ్నం ఢిల్లీ చేరు కున్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలను కలువనున్నట్లు తెలుస్తోంది. మంత్రులు సమర్దవ ంతమైన పాలన అందిస్తూ పనితీరు మెరుగుపరుచు కోవడంతో - మిగతా 2 లో

## సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్పు

- కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు హరీశ్ రావు విచారణ
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు
- సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్
- ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్
- తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందన్న హరీశ్



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు నేడు హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ విచారణలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు దారితీసిన పరిస్థితులు, బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణ వంటి పలు కీలక అంశాలపై హరీశ్ రావు కమిషన్‌కు తన వాదనలు వినిపించారు. ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపిస్తూ ఆయన వివరణ ఇచ్చారు.

**రీడిజైన్‌కు బలమైన కారణాలు**

కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేయడానికి ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి వచ్చిన అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు - మిగతా 2 లో

## ఇక ఊరుకోను

8 ఇప్పటికీ వారిలో మార్పు లేదు

8 నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్న నారా లోకేశ్

8 ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదని వెల్లడి

8 సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతామని వ్యాఖ్యలు



తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం... కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పార్వతీపురం సమీపంలోని చిన బొండపల్లిలో టీడీపీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ"ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంటా, ఇక ఊరుకునేది లేదు... ఉద్దేశపూర్వకంగా టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తా" అని స్పష్టం చేశారు. - మిగతా 2 లో

## ఏ రహదారి నిర్మాణం ఆలస్యం కాకూడదు

- సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలన్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జులై నెలా ఖరుకు పరిష్కరించాలి
- ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతం
- నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన రహదారి ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం



రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించిన భూసే కరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని తేల్చి చెప్పారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన రహదారి ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సంవత్సరం రూ.20,067 కోట్ల విలువైన 1040 కిలోమీటర్ల రహదారి పనులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఇకపై ఏ రోడ్డు నిర్మాణమూ ఆలస్యం కాకూడదని సీఎం స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ. 11,325 కోట్లతో 770 కిలోమీటర్ల రహదా రులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు తెలిపారు.ఏపీలో మొత్తం 8744 కిలోమీటర్ల వరకు రహదారులు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. వీటిలో 4406 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్‌ఏఐ రహదారులు, పీఐయూ-ఎంఓఆర్టీహెచ్ పరిధిలో 641 కిలోమీటర్ల రోడ్లు, ఎన్‌హెచ్ కింద 3697 కిలోమీటర్ల - మిగతా 2 లో

## రోడ్‌మ్యాప్ రెడీ

- అన్ని జిల్లాల్లో యాక్షన్‌ప్లాన్, విజన్ డాక్యుమెంట్ తయారైందన్న సీఎం చంద్రబాబు
- మండలాల వారీగా కూడా రోడ్‌మ్యాప్ రూపొందించామని వెల్లడి
- స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన సీఎం




రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు- మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

### అతి త్వరలో

# భారత్‌కు స్టార్‌లింక్




మన ఇండియాకు స్టార్‌లింక్ వచ్చేస్తోంది.. ఇకపై శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసులను వేగంగా పొందవచ్చు. అతి త్వరలో భారత టెలికం మార్కెట్లో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సర్వీసులను ప్రారంభించేందుకు స్టార్ లింక్ రెడీ అవుతోంది. ప్రపంచ బిలియనీర్, స్పేస్ఎక్స్ అధినేత ఎలన్ మస్క్‌కు ఈ స్టార్‌లింక్ శాటిలైట్ సర్వీసులను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి ఇటీవలే డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ నుంచి కీలక లైసెన్స్ పొందింది. భారతీ ఎయిర్‌టెల్‌కు వన్‌వెబ్, రిలయన్స్ జియో సైతం అనుమతులు పొందింది. స్టార్ లింక్ సర్వీసు ధరలు ఎంత ఉంటాయి అనేది ఆసక్తిగా మారింది.ఇప్పటికే, వంద దేశాలకు పైగా శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసులను స్టార్‌లింక్ అందిస్తోంది. బంగ్లాదేశ్‌లోనూ శాటిలైట్ డేటా సర్వీసులను ప్రారంభించింది. హార్డ్‌వేర్ డేటా రిసీవర్ ధరను రూ.33 వేలుగా నిర్ణయించింది. నెలవారీ ప్లాన్ ధరలు రూ.3 వేల నుంచి ప్రారంభం అవుతాయి.స్టార్‌లింక్ ఇండియా ధరలపై ప్రారంభ అంచనాలు మారుతున్నాయి. స్టార్‌లింక్ ఇండియా మాజీ అధిపతి సంజయ్ భార్గవ మొదటి ఏడాదిలో ఖర్చు రూ. 1.58 లక్షలుగా అంచనా వేశారు. ఆ తరువాతి సంవత్సరాల్లో రూ. 1.15 లక్షలకు తగ్గుతుంది. కొత్త గణాంకాల ప్రకారం.. బంగ్లాదేశ్‌లో స్టార్‌లింక్ ధరల మాదిరిగానే భారత్‌లోనూ ఉంటాయని భావిస్తున్నారు.

**మారుమూల ప్రాంతాల్లోకి స్టార్‌లింక్ :**

జియో, ఎయిర్‌టెల్, టెలికం కంపెనీలు బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులను అందిస్తున్నాయి. అందులోనూ ఫ్రీ ఇన్‌స్టలేషన్ సర్వీసు కూడా ఇస్తున్నాయి. 100%వీఎజూం% స్పీడ్ అన్‌లిమిటెడ్ డేటాను కేవలం రూ. 1000 లోపే ఆఫర్ చేస్తున్నాయి. అలాగే %బాయి%, టీవీ బెనిఫిట్స్ అదనంగా పొందవచ్చు. వీటితో పోలిస్తే.. స్టార్ లింక్ ధర ఎక్కువే. టెలికాం సిగ్నల్స్ అందని మారుమూల గ్రామాలు, కొండ ప్రాంతాల్లో కూడా స్టార్ లింక్ సర్వీసులను పొందవచ్చు.ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ల ద్వారా సర్వీసులను అందిస్తోంది. 600 జిబిపియస్ నుంచి 700 జిబిపియస్ బ్యాండ్‌విడ్త్‌ను అందించాలని యోచిస్తోంది. భూమికి 550 కిలోమీటర్ల ఎగువన ఉండే ఈ శాటిలైట్లు స్టార్‌లింక్‌కు 7వేలు ఉన్నాయి.అయితే, ఈ శాటిలైట్ల సంఖ్యను 40వేలకు పెంచనుంది. లైసెన్స్ ఉన్న కంపెనీలు, కమర్షియల్ శాట్‌కామ్ స్పెక్ట్రమ్ పొందాలంటే ఇంకా సమయం ఉంది. ఈ సర్వీసుకు సంబంధించి స్పెక్ట్రమ్ ధరల నిబంధనలు, షరతులపై ట్రాయ్ ప్రభుత్వానికి సిఫారసులను పంపింది.కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలతో స్పెక్ట్రమ్ కేటాయింపులు జరగాల్సి ఉంది. ఆ తర్వాతే ఈ సర్వీసులను ప్రారంభించగలవు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ అథరైజేషన్ సెంటర్ నుంచి కూడా అనుమతులు పొందాలి. మౌలిక సదుపాయాలు కూడా తప్పనిసరి. శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసులకు ఇంకా సమయం పట్టొచ్చు.

**ఆసియాలో స్టార్‌లింక్ విస్తరణ వేగవంతం :**

ప్రస్తుతం జపాన్, మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, భూటాన్, బంగ్లాదేశ్ వంటి ఎంపిక చేసిన ఆసియా దేశాలలో స్టార్‌లింక్ శాటిలైట్ డేటా సర్వీసులను అందిస్తోంది. రెసిడెన్షియల్ లైట్ ప్లాన్‌ల ధర సాధారణంగా నెలకు రూ. 2,600 నుంచి రూ.3వేల వరకు ఉంటుంది.అయితే, బేస్ ప్లాన్‌ల ధర మార్కెట్‌ను బట్టి రూ. 4వేల నుంచి రూ.6వేల మధ్య ఉంటుంది. ఆపరేటింగ్ లైసెన్స్ పొందినప్పటికీ, భారత్‌లో సర్వీసుల ప్రారంభానికి ముందు స్టార్‌లింక్ ఇంకా నియంత్రణ అడ్డంకులను అధిగమించాల్సి ఉంది. ట్రాయ్ స్పెక్ట్రమ్ కేటాయింపు సిఫార్సులు ఇప్పటికీ  నుంచి ఆమోదం పొందాల్సి ఉంది.

# మంత్రులకు శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ కసరత్తు




పాటు ప్రజలకు వేగవంతమైన సేవలు అందించొచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. నిన్నటి మంత్రివర్గ విస్తరణతో మంత్రుల సంఖ్య 15కు చేరింది. కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, గడ్డం వివేక్‌లకు శాఖలు కేటాయించాల్సి ఉంది. కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడిన తరువాత సీఎం వారికి శాఖలు కేటాయించనున్నారు.గడిచిన పది రోజులుగా రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, పోటీ చేసిన నాయకుల అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పనితీరు, పార్టీ స్థితిగతులు, మంత్రులు పని తీరు, ఇతర పార్టీల బలాబలాలు, నాయకుల మధ్య విబేధాలు తదితర అంశాలపై ఆరా తీశారు. చాలా మంది ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు మంత్రుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.మంత్రుల శాఖల మార్పులు చేర్పులు జరగనున్నాయా? : స్థానికంగా కూడా అధికారులు సక్రమంగా పలకడం లేదని, పేరుకే కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వాళ్లకే పనులు అవుతున్నాయని కొన్ని నియోజకవర్గాలకు చెందిన నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణ జరిగినందున సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన ముగ్గురికి శాఖలు కేటాయించడమే కాకుండా, ఇప్పుడున్న మంత్రుల శాఖల మార్పులు, చేర్పులు చేసేందుకు కూడా సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలు ద్వారా తెలుస్తోంది. ప్రధానంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న, సమర్ధవంతంగా పని చేయలేని, నిఘా వర్గాల నివేదిక, మంత్రుల పనితీరు, పార్టీ నాయకుల అభిప్రాయాలు తదితర అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గతంలో కేసీఆర్ కేబినెట్‌లో ఎవరికి ఏయే శాఖలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాఖల కేటాయింపు ఎలా ఉంది. కేటాయించిన శాఖల్లో ఆయా మంత్రులు సమర్ధవంతంగా పని చేస్తున్నారా లేదా తదితర అంశాలు పరిశీలన చేసి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.ఏఐసీసీ తుదినిర్ణయం తర్వాతే : అయితే కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు దగ్గర నుంచి ఉన్న మంత్రుల శాఖల మార్పులు - చేర్పులు వరకు ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దగ్గరల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండే అవకాశం ఉండడంతో మార్పులు, చేర్పులు చేయడం ద్వారా నష్టం జరగకుండా కూడా తగు జాగ్రత్త తీసుకుంటారని సమాచారం. సీఎం వద్ద ఎక్కువ శాఖలు ఉండడంతో ఆయన వద్ద నుంచి మూడు, నాలుగు శాఖలు మంత్రులకు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి వారి అనుమతితో రేవంత్ రెడ్డి ఈ రాత్రికి లేదా మంగళవారం ఉదయానికి కానీ స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# ఏ రహదారి నిర్మాణం ఆలస్యం కాకూడదు

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టులకు చెందిన 3483 కిలోమీటర్ల వరకు రహదారులు నిర్మాణంలో ఉన్నట్లు వెల్లడించారు. మరికొన్నింటిని త్వరలో చేపట్టనున్నట్లు తెలియజేశారు. వీటిలో ఎన్‌హెచ్ఏఐ కింద 1392 కిలోమీటర్ల రహదారులు, 2091 కిలోమీటర్ల ఎంవోఆర్‌టీహెచ్ రోడ్లు ఉన్నాయని ముఖ్యమంత్రికి వివరించారు.గుంతలు లేని రహదారులు కోసం గతేడాది నవంబర్‌లో రూ.860.81 కోట్లతో ప్రారంభించిన పనుల్లో 97 శాతం ఈ జూన్ 6 నాటికి పూర్తయ్యాయని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 19,475 కిలోమీటర్ల మేర రహదారుల్లో గుంతలన్నీ పూడ్చి మరమ్మతులు పూర్తైనట్లు చెప్పారు. మిగిలిన రోడ్ల మరమ్మతులను జూలై 31 నాటికి పూర్తి కానున్నాయని అధికారులు వెల్లడించారు.

**గుంతల రోడ్లకు గుడ్ బై - రయ్‌రయ్‌మంటూ రైడ్!**

**ట్రాఫిక్ కష్టాలకు చెక్ - ఇక ఆ రహదారులన్నీ డబుల్ రోడ్లుగా అప్‌గ్రేడ్**

రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని తేల్చి చెప్పారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన రహదారి ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సంవత్సరం రూ.20,067 కోట్ల విలువైన 1040 కిలోమీటర్ల రహదారి పనులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఇకపై ఏ రోడ్డు నిర్మాణమూ ఆలస్యం కాకూడదని సీఎం స్పష్టం చేశారు. ఎన్‌హెచ్ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కిలోమీటర్ల రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు తెలిపారు.ఏపీలో మొత్తం 8744 కిలోమీటర్ల వరకు రహదారులు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. వీటిలో 4406 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్ఏఐ రహదారులు,



పీఐయూ-ఎంఓఆర్టీహెచ్ పరిధిలో 641 కిలోమీటర్ల రోడ్లు, ఎన్‌హెచ్ (ఆర్?అండ్?బీ) కింద 3697 కిలోమీటర్ల రోడ్లు ఉన్నట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టులకు చెందిన 3483 కిలోమీటర్ల వరకు రహదారులు నిర్మాణంలో ఉన్నట్లు వెల్లడించారు. మరికొన్నింటిని త్వరలో చేపట్టనున్నట్లు తెలియజేశారు. వీటిలో ఎన్‌హెచ్ఏఐ కింద 1392 కిలోమీటర్ల రహదారులు, 2091 కిలోమీటర్ల ఎంవోఆర్‌టీహెచ్ రోడ్లు ఉన్నాయని ముఖ్యమంత్రికి వివరించారు.గుంతలు లేని రహదారులు కోసం గతేడాది నవంబర్‌లో రూ.860.81 కోట్లతో ప్రారంభించిన పనుల్లో 97 శాతం ఈ జూన్ 6 నాటికి పూర్తయ్యాయని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 19,475 కిలోమీటర్ల మేర రహదారుల్లో గుంతలన్నీ పూడ్చి మరమ్మతులు పూర్తైనట్లు చెప్పారు. మిగిలిన రోడ్ల మరమ్మతులను జూలై 31 నాటికి పూర్తి కానున్నాయని అధికారులు వెల్లడించారు.

# రోడ్‌మ్యాప్ రెడీ

మొదటిపేజీ తరువాయి

అనంతరం మాట్లాడుతూ సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు.టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్ అని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్‌లో అదే కీలకంగా మారనుందన్నారు. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయన్నారు. కాబట్టి అభివృద్ధి చెందుతున్నటెక్నాలజీని అందిపుచ్చుకుని రాష్ట్రం ముందుకుసాగాలన్నారు. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తామని గుర్తు చేశారు. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామన్నారు. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశామని వివరించారు.

**స్వర్ణాంధ్ర కార్యాలయాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

ప్రజాప్రతినిధులు అంతా సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చామన్నారు. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలని ఆదేశించారు. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే శ్రీకాకుళం వెనకబడిందని, తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తామన్నారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు.

ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగిందన్నారు.'అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుంది' -ముఖ్యమంత్రి చంద్రబాబు.ఉత్తమ మార్గదర్శులకు అవార్డులు: ఎమ్మెల్యేలు మనసుపెట్టి పనిచేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని చంద్రబాబు అన్నారు. గ్రామాలను దత్తత తీసుకున్న ఉత్తమ మార్గదర్శులకు అవార్డులు అందిస్తామన్నారు. రాజకీయాలు, పరిపాలన అంతిమంగా ప్రజలకు లబ్ధి కలిగించాలన్నారు. భవిష్యత్తులో సమస్యలు, పరిష్కారాలు అన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతాయన్నారు. ప్రజలందరి ఆరోగ్య వివరాలు డిజిటలైజ్ చేస్తామని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్ష చేస్తామని, ఆరోగ్య వివరాల డిజిటలైజేషన్‌ను కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామని తెలిపారు.అగ్రిటెక్‌లో ఏఐ సాంకేతికత ఉపయోగించేలా చర్యల చేపడతామన్నారు. విద్యారంగంలో అనేక మార్పులు చేస్తామని, ఫ్లెక్సిబుల్ ఎడ్యుకేషన్, నాట్ ఫిక్స్‌డ్ ఎడ్యుకేషన్ అనే విధానం రావాలన్నారు. ప్రతి కోర్సును విద్యార్థులే ఎంచుకుంటారని

# ఇక ఊరుకోను



మొదటిపేజీ తరువాయి

**6 శాసనాలు నరనరాన ఎక్కించాలి**

యువగళం పాదయాత్ర చేసినపుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించా, బాబుగారి అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది. శంఖారావం కార్యక్రమంలో మీవద్దకు వచ్చా. జిల్లాకు వచ్చినపుడు ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తలను కలుస్తానని ఇచ్చిన హామీమేరకు మీ ముందు నిలబడుతున్నా. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును నిర్దేశిస్తూ ఆరుశాసనాలు ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, అన్నదాత కు అండగా, యువగళం, స్త్రీశక్తి, సోషల్ రీఇంజనీరింగ్ %-% పేదల సేవలో, కార్యకర్తే అధినేత. ఒకటికి 10సార్లు మాట్లాడి ఈ శాసనాలు పెట్టాం. సామాన్య కార్యకర్త నుంచి పొలిట్ బ్యూరో వరకు ఇదే లైన్ నరనరాన ఎక్కించాలి.

**కార్యకర్తల ఆకాంక్షలమేరకు నేతలు పనిచేయాలి**

ఈరోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల నాయకులు పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడాలి. సమస్యలుంటే మాట్లాడాలి, పోరాడాలి, సాధించాలి. తల్లికివందనం పథకం కింద త్వరలో ఒకేసారి తల్లుల ఖాతాలో డబ్బు వేస్తున్నాం. సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నాం. గత అయిదేళ్ల విధ్వంసక పాలన వల్ల అన్నీ ఒకేసారి చేయాలంటే డబ్బు మనవద్ద లేదు. దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రామం, జోనల్, మండలం, జిల్లాస్థాయిల్లో ఎక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలి. సాధ్యం కాకపోతే మా దృష్టికి తేవాలి. పార్టీపై అలిగి ఇళ్లలో కూర్చుంటే రాష్ట్రానికి అన్యాయం చేసిన వారవుతారు.

**అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో లాగే ఉండాలి**

వైసీపీ అధినేత జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా బెంగుళూరులో ప్యాలెస్ లో పడుకుంటారు. కార్యకర్తలను కలవరు. ఆయన ఇంటిముందు గేటు 30 అడుగులు కట్టారు. ఓడిపోయాక కార్యకర్తలు లోపలకు వెళ్లకుండా జైలుమాదిరి గేటు కట్టుకున్నాడు. కార్యకర్తలను కలవరు, వారు చెప్పింది వినరు. అధికారంలో ఉన్నా మనం ప్రతిపక్షంలో మాదిరి వ్యవహరించాలి. 10 నిర్ణయాల్లో 3 తప్పు అవుతాయి, సరిచేసుకుంటాం. ఇది మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, సంక్షేమం అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతాం. గత ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటాం. మీ భవిష్యత్తుకు నాది బాధ్యత. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల వివరాలిస్తే పార్టీ కార్యాలయం ద్వారా పరిష్కరిస్తాం" అని మంత్రి లోకేశ్ చెప్పారు.ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్పు


మొదటిపేజీ తరువాయి

తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించినట్లు చెప్పారు."తమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కూడా కోరాం. కానీ, ఏకపక్షంగా పనులు మొదలుపెడితే ఖర్చు వృథా అవుతుందని వారు చెప్పారు" అని హరీశ్‌రావు వివరించారు. అనంతరం మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నాటి సీఎం ఫడ్నవీస్‌ను కలిసి తమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని, ఎంత నష్టపరిహారమైనా చెల్లిస్తామని కోరినట్లు తెలిపారు."ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం (మహారాష్ట్ర, కేంద్రం, తెలంగాణలో) తమ్మిడిహట్టి ఒప్పందం కుదర్చడంలో విఫలమైంది. అలాంటిది మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వాప్కోస్ సంస్థ ద్వారా సర్వే చేయించిన తర్వాత ప్రాజెక్టు స్థలాన్ని మార్చాల్సి వచ్చిందని కమిషన్‌కు స్పష్టం చేశారు.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా, అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లో మార్పులు జరిగాయని, గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి స్థల మార్పులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు సూచించడంతో, వారి సలహా మేరకే స్థలం మార్చినట్లు వివరించారు.ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, దీనికి కూడా మంత్రివర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నాయని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు చెప్పారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వ అనేది పూర్తిగా ఇంజినీర్లు చూసుకునే సాంకేతిక అంశమని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్ రావు వివరించారు.విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, "కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించాను. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. వాస్తవాలను వివరించాను" అని అన్నారు.

# అమెరికాలో హింసాత్మక నిరసనలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినమైన వలస విధానం ఆయనకు అడ్డంకిగా మారింది. వలస విధానానికి వ్యతిరేకంగా అమెరికాలోని అనేక ప్రాంతాల్లో హింసాత్మక నిరసనలు జరిగాయి.కార్లకు నిప్పు పెట్టడం ద్వారా నిరసనకారులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.అమెరికా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన తర్వాత డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫస్ట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ పరిపాలనలో భాగంగా, మొదటి భాగం అమెరికా నుండి అక్రమ వలసదారులను బహిష్కరించడం లేదా వారిని వారి దేశానికి తిరిగి పంపడం. రెండవది ఆర్థిక పన్ను విధానం. ఇప్పుడు, డొనాల్డ్ ట్రంప్ వలస విధానానికి భారీ వ్యతిరేకత ఉంది మరియు అమెరికా ఎక్కడికక్కడ తగలబెట్టబడింది. కార్లు ఎక్కడికక్కడ తగలబడుతున్నాయి.అమెరికా అక్రమ వలస విధానం హింసాత్మక నిరసనల రూపాన్ని సంతరించుకుంది. అమెరికాలో ఇంతకు ముందెన్నడూ చూడని స్థాయిలో నిరసనలు జరుగుతున్నాయి. అక్రమ వలసదారులను దేశం నుండి బలవంతంగా పంపవద్దని మరియు అక్రమ వలస విధానాన్ని వదిలివేయాలని డిమాండ్ చేస్తూ హింసాత్మక నిరసన జరుగుతోంది. ఈ



నిరసనను ఆపడానికి నేషనల్ గార్డ్‌ను ఉపయోగిస్తున్నారు. నిరసనను ఆపడానికి ప్రత్యేక సైనిక దళాలను ఉపయోగిస్తున్నప్పటికీ, అమెరికా ప్రభుత్వం ఈ నిరసనను ఆపలేకపోయింది.రెండు రోజుల క్రితం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో ప్రారంభమైన నిరసన హింసాత్మక రూపాన్ని సంతరించుకుంది. ట్రంప్ ప్రభుత్వం ఇక్కడ కాలిఫోర్నియా నేషనల్ గార్డ్ సైనికులను మోహరించింది. ఈ నిరసన సమావేశం చట్టవిరుద్ధంగా పరిగణించ బడుతుంది.అక్రమ వలస విధానం అధికారిక సంతకం: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలస విధానం గురించి మాట్లాడుతున్నారు. అధికారికంగా సంతకం చేసిన తర్వాత ఇప్పుడు ఈ సమస్య తలెత్తింది. నిరసన హింసాత్మక రూపం దాల్చుతున్న దృష్ట్యా, 2,000 మంది నేషనల్ గార్డ్‌లను మోహరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా వలస విధానంపై సంతకం చేసిన తర్వాత నిరసన హింసాత్మక రూపాన్ని సంతరించుకుందని వైట్ హౌస్ కార్యదర్శి కరోలిన్ లీవిట్ అన్నారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్‌లో కోవర్టులు కొత్త వాస్తవమా?

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన సరిగా పనిచేయడం లేదని నలుగురైదుగురు కాంగ్రెస్ నేతలు తరుచూ ఢిల్లీ వచ్చి సోనియాగాంధీకి ఫిర్యాదు చేస్తూ ఉండేవారు. అప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండేది కనుక పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఆమెను కలుసుకునేందుకు నేతలు క్యూలు కట్టేవారు. ఒక రోజు సోనియాగాంధీ లోక్ సభలోనే ఒక వర్కింగ్ కమిటీ సభ్యుడితో మాట్లాడుతూ 'ఇదేమిటి? వైఎస్‌పై ఎప్పుడూ ఏవో ఫిర్యాదులు వస్తున్నాయి' అని అడిగారు. 'మేడమ్, మీ పక్కన మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ, శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్, చిదంబరం, నేను కూర్చున్నాం. మన్మోహన్ సింగ్ ఎప్పుడూ ఎన్నికల్లో నెగ్గలేదు. చిదంబరం ఎంపీగా ఉన్న తమిళనాడులో కాంగ్రెస్ ఎప్పుడూ అధికారంలోకి రాలేదు. శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్ మన పార్టీ కాదు. ప్రణబ్ ముఖర్జీ నాలాగే మొదటి సారి ఎన్నికల్లో గెలిచారు. మీరు యూపీ నుంచి గెలిచారు కాని యూపీలో మన పార్టీ లేదు. పార్టీ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతే, మరి కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ మీద ఫిర్యాదులు వస్తే ఆయన అధికారం ఎలా చలాయించాలో మనం చెప్పగలమా..' అని ఆయన జవాబిచ్చారు. అందుకు సోనియా నిజమే.. అని నవ్వుతూ అంగీకరించారు. మరునాడు సెంట్రల్ హాలు గుండా వెళుతుండగా ఒక మాజీ ఎంపీ ఆమె వెంటపడి వైఎస్‌పై ఏవో ఫిర్యాదులు చేయబోతే గట్టిగా మందలించారు. 'మీకు ఇదే పనా?' అని అడిగారు. దీనితో ఆయన ఖంగుతిని వెళ్లిపోయారు. మొదట్లో వైఎస్ మాటిమాటికీ ఢిల్లీ వచ్చి రాష్ట్ర పరిణామాల గురించి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. ఎవరు ఏ లేఖలు రాసినా, ఫిర్యాదులు చేసినా ఆయనను పిలిపించేవారు. కాని ఆయన క్రమంగా తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నవారిపై పై చేయి సాధించారు. వారి ఎత్తులకు పై ఎత్తు వేసేవారు. అధిష్ఠానం వద్ద తన నిర్ణయాల గురించి గట్టిగా వాదించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును బలంగా వ్యతిరేకించేవారు. ఒక సందర్భంలో తాను రాజీనామా చేసి బెంగళూరు వెళిపోతానని చెప్పినట్లు సమాచారం. తొలి రోజుల్లో తాను అంతరాత్మగా వ్యవహరించే కేవీపీ రామచందర్‌రావుకు రాజ్యసభ టికెట్ ఇప్పించుకోలేకపోయారు. కాని క్రమంగా అధిష్ఠానంపై పట్టు సాధించిన తర్వాత కేవీపీకి టికెట్ ఇవ్వాల్సి వచ్చింది. తన వర్గీయులకే ఎమ్మెల్యే టిక్కెట్లు ఇప్పించుకోగలిగిన శక్తి ఆయన సంపాదించారు. కాంగ్రెస్ రాజకీయాలు అప్పటికీ ఇప్పటికీ ఏమైనా మారాయా? అధిష్ఠానం విన్నా, వినకపోయినా ఇప్పటికీ ఢిల్లీ వచ్చి నేతల్ని కలుసుకుని ఫిర్యాదులు చేసేవారు మాత్రం మారలేదు. సోనియాగాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జిల నివేదికలకు ఎక్కువ విలువ ఇచ్చేవారు. వారు మేనేజ్ అవుతున్నారంటే మార్చేసేవారు. కాంగ్రెస్ దాదాపు అన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీలో నిరంతరం అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతల హడావిడి ఎక్కువగా ఉండేది. ప్రతి పార్టీ ప్రధాన కార్యదర్శి చుట్టూ రాష్ట్రాల నేతలు తిరిగేవారు. టికెట్ కోసం ఢిల్లీలో నేతల చుట్టూ ఎలా తిరగాల్సి వచ్చేదో ఇటీవల మాజీ కాంగ్రెస్ నేత గల్లా అరుణకుమారి తన ఆత్మకథలో రాశారు. ఒక నాయకుడు తానిచ్చిన కాగితాలు క్రింద విసిరికొట్టారని చెప్పారు. రాష్ట్ర సీనియర్ నేతల అంతర్గత రాజకీయాలు తన పుస్తకంలో స్పష్టంగా వివరించారు. కాంగ్రెస్ వివిధ రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన తర్వాత కూడా కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం పనిచేసే తీరు మాత్రం మారలేదు. కాంగ్రెస్ కూడా ఇప్పటి బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నట్లే లాగే వివిధ రాష్ట్రాల్లో తామే అధికారంలో ఉండాలని కోరుకునేది. 'బండి ముందుకు సాగాలంటే రెండు ఎద్దులు ఉండాలి. ఆ విధంగా కాక ఒకటి ఎద్దు, మరొకటి ఒంటె, గాడిద, కంచర గాడిదో అయితే బండి ముందుకు సాగదు..' అని రాజీవ్ గాంధీ స్వయంగా చెప్పారు. ఇటీవల రాహుల్‌గాంధీ గుజరాత్‌లో కాంగ్రెస్ ముఖ్యనాయకులతో సమావేశమైన తర్వాత తమ పార్టీలో సగం మంది నాయకులకు పైగా బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నారని చెప్పారు. అయితే రాహుల్‌గాంధీ చెప్పిందేమీ కొత్త విషయం కాదు. కాంగ్రెస్ పార్టీలో కోవర్టు సంస్కృతి ఎప్పటి నుంచో ఉన్నది. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ నేతలు తమ పనులకోసం అధికారంలో ఉన్న తమ ప్రత్యర్థి పార్టీతో అంటకాగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కొందరు కాంగ్రెస్ నేతలు ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. దిగ్విజయ్‌సింగ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాలంలో మధ్యప్రదేశ్‌లో చాలా మంది కాంగ్రెస్ నేతలు, ఆయన సోదరుడితో సహా బీజేపీలో చేరారు. 'ఇదేమిటి సార్..' అని అడిగినప్పుడు 'మరి వారంతా ఎలా బతకాలి? అధికారంలో లేనప్పుడు అధికారంలో ఉన్న పార్టీ నేతలతో చేతులు కలపడం అనేది మామూలే. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయంటే ఒక విజిల్ వేస్తే వారంతా మళ్లీ మా పార్టీలోకి వస్తారు చూడండి..' అని నవ్వారు. ఆయన చెప్పిన విధంగా అయిదేళ్ల తర్వాత మళ్లీ దిగ్విజయ్‌సింగ్ సోదరుడితో పాటు బీజేపీలో చేరిన అనేకమంది కాంగ్రెస్ నేతలు మళ్లీ స్వంత పార్టీలోకి వచ్చారు. అయితే పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న విశ్వాసం ఉన్నప్పుడే ఏ విజిల్ అయినా పనిచేస్తుంది. గుజరాత్‌లోనే కాదు, అనేక రాష్ట్రాల్లో నరేంద్రమోదీ ఇతర పార్టీల నేతల్ని ఎలా మచ్చిక చేసుకోవాలో, తన పార్టీని ఎలా విస్తరించాలో అన్న విషయంపై పట్టు సాధించారు. రాజకీయాల్లో అవసరాలు, ప్రయోజనాలు, ప్రలోభాలను అధిగమించి వ్యవహరించేవారు అరుదు. మొఘల్స్, పోర్చుగీస్, డచ్, బ్రిటిష్ వారు దండయాత్రలు చేసి రాజ్యాలు కబళించినప్పుడు కూడా వారి అండకోసం స్థానిక రాజులు ప్రయత్నించిన తలుపులు తెరిచిన చరిత్ర ఉంది...

## ఈసీకి జ్ఞానోదయం ఎప్పుడు?

తలనొప్పికలు తిలోదకాలొదిలి అవకతవకలకు అసలైన చిరునామాగా మారిన ఎన్నికల సంఘం(ఈసీ) సిగ్గుపడాల్సిన విషయమిది. ఆరోపణలొచ్చినప్పుడూ, 'రాద్ధాంతం చేయవద్దు' మౌనంతోనో, దబాయింపుతోనో తప్పించుకోజూస్తున్న ఈసీపై సోమవారం పార్లమెంటు ఉభయసభలూ దద్దరిల్లాయి. మహారాష్ట్రలో ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ ఆరోపణలు చేస్తూ మూల్గిల్లుతోంది. నెల క్రితం కూడా ఆ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ మీడియా సమావేశంలో ఈసీపై అభియోగాలు మోపారు. అయిదు నెలల వ్యవధిలో కొత్తగా 39 లక్షలమంది ఓటర్లు ఎలా పుట్టుకొచ్చారని ప్రశ్నించారు. అవి ఆధార రహితం, తప్పుదోవ పట్టించే అభూతాలని చెప్పటం తప్ప నిర్దిష్టంగా ఫలానా చోట ఏం జరిగిందో, ఓటర్ల సంఖ్య పెరగటానికి కారణమేమిటో వివరించే ప్రయత్నం ఈసీవైపు నుంచి లేదు! అటు బెంగాల్‌లో ఈ మాదిరి అవకతవకలే బయటపడి ఆ సంస్థ పరువు బజారుపాలు చేశాయి. ఓటర్ల జాబితా అవకతవకలతోపాటు నకిలీ ఓటరు కార్డులు రాజ్యమేలుతున్నాయని తృణమూల్ ఫిర్యాదు చేస్తే మూడు నెల్లో సరిచేస్తామన్న జవాబొచ్చింది. వెనువెంటనే దర్యాప్తు చేసి దీనివెనక జరిగిందేమిటో తేల్చిచెప్పడానికి బదులు సరిచేస్తామనటంలో మర్మమేమిటి? అక్కడే కాదు... హరియాణా, గుజరాత్, ఒడిశా, యూపీల్లో సైతం ఇలాగే జరిగిందని విపక్ష సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఎన్నికలు జరిగిన ఢిల్లీలోనూ ఇదే తంతు నడిచిందని ఆప్ ఆరోపణ. రాజ్యాంగ సంస్థగా ఎంతో హుందాగా, నియమ నిబంధనలకు లోబడి పనిచేయాల్సిన సంస్థ ఇలా అడుగడుగునా కంతలతో, లోపాయికారీ వ్యవహారాలతో ఎన్నికలు జరిపించటం సిగ్గుచేటు కాదా? ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ నిష్పాక్షికంగా నిర్వహించాల్సిన క్రతువు. అది కాస్తా ఈమధ్య కాలంలో నవ్వుల పాలవుతున్న వైనం కనబడుతున్నా తనకేం సంబంధం లేనట్టు ఆ సంస్థ ప్రవర్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో నిరుడు ఎన్నికల సందర్భంగా కేంద్రంలోని అధికార ఎన్డీయే కూటమితో కొత్తగా చుట్టరికం కుదిరిందన్న ఏకైక కారణంతో అప్పటి విపక్ష నాయకులు చెప్పినట్టల్లా అధికారులను బదిలీలు చేశారు. పర్యవసానంగా ఇతర జిల్లాల్లో జరిగిన దారుణ ఉదంతాల సంగతలా ఉంచి పల్నాడు ప్రాంతం ఎంతటి హింసను చవిచూసిందో, ఎన్ని గ్రామాల ప్రజలు ఇళ్లూ వాకిళ్లూ వదిలి ప్రాణభయంతో పారిపోయారో మీడియా సాక్షిగా వెల్లడైంది. పోలింగ్ కేంద్రాల దురాక్రమణ, తెల్లారుజాము వరకూ పోలింగ్ తంతు కొనసాగటం వంటి అరాచకాలకు అంతులేదు. సాయంత్రం గడువు ముగిసే సమయానికి పోలింగ్ కేంద్రం గేట్లు మూసి ఆ ఆవరణలో ఉన్నవారికి మాత్రమే స్లిప్‌లిచ్చి ఓటు వేయటానికి అనుమతించాలని నిబంధనలు చెబుతున్నాయి. క్యూలో చిట్టచివర గేటు దగ్గర ఉన్నవారికి ఒకటో నంబర్ స్లిప్ ఇవ్వటంతో మొదలెట్టి బూత్ సమీపంలో ఉన్నవారికి ఆఖరి స్లిప్ ఇవ్వాలి. ఓటేశాక ఆ స్లిప్‌లు భద్రపరచాలి. సీసీ టీవీ ఫుటేజీలు భద్ర పరచాలి. ఇదంతా జరిగిందా? పోలింగ్ ముగిసిన నాలుగురోజుల తర్వాత 12.5 శాతం ఓటింగ్ పెరిగినట్టు చూపటానికి ఈసీ ఏమాత్రం మొహమాట పడలేదు. ఇదంతా ఎక్కడ బయటపడుతుందోనన్న కంగా రుతో పరాజితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించే సమయానికే ఈవీఎంల డేటా ఖాళీ చేశారు. వీవీప్యాట్ స్లిప్‌లు ధ్వంసం చేశారు. ఈవీఎంలో రికార్డయిన ఓట్ల లెక్కలు బయటకు తీసి, అవి వీవీప్యాట్ స్లిప్‌లతో సరిపోల్చాలని కోరితే డమ్మీ గుర్తుతో కొత్తగా నమూనా పోలింగ్ నిర్వహించ టానికి సిద్ధపడ్డారు! ఇక భద్రపరిచిన ఈవీఎంలలో చార్జింగ్ ఎలా పెరుగుతుందో ఇంతవరకూ చెప్పలేకపోయింది. వీటిపై వైఎస్సార్ కాంగ్రెస్ నిలదీస్తే జవాబివ్వటానికి ఈసీకి నోరు పెగలదు. పార్లమెంటులో ఇంత దుమారం రేగాక డూప్లికేట్ కార్డులపైనా, ఓటర్ల జాబితా అవకతవకలపైనా సాధికారికంగా, పద్ధతిగా జవాబివ్వడానికి బదులు వేరే మార్గం ఎంచుకుంది. 'ఈసీ వర్గాలు' అనే పేరుతో ఒక వివరణ బయటికొదిలింది. ఆ సంస్థ తనను తాను ఏమనుకుంటున్నదో గానీ ఇలా మీడియాకు లీకులివ్వటం మర్యాదైన సంగతి కాదు. ఒక పార్టీయో లేదా ప్రభుత్వమో తమ ఆలోచనలపై ప్రజాస్పందనేమిటో తెలుసుకోవటానికి లీకులిస్తుంటాయి. దాని ప్రయోజనం దానికుంటుంది. కానీ ఈసీ అలా చేయటంలో అంతర్యమేమిటి? ఉదాహరణకు డూప్లికేట్ ఓటర్ కార్డులు వారసత్వపు సమస్యగా తేల్చిచెప్పింది. 2008%-%13 మధ్యే ఈ కార్డులు జారీ అయ్యాయన్నది. అదే నిజమనుకుంటే ఆ సంగతి ఈసీకి ఎప్పుడు తెలిసింది? తెలిశాక తీసుకున్న చర్యలేమిటి? ఇన్నాళ్లూ సరిదిద్దక పోవటానికి కారణాలేమిటి? అధికారికంగా ఇలాంటి తెలివితక్కువ జవాబు లిస్తే మరిన్ని ప్రశ్నలు వచ్చిపడతాయన్న భయంతోనే ఆ సంస్థ లీకులతో సరిపెట్టింది. ఎంతకాలం ఈ దాగుడుమూతలు? ఎన్నాళ్లు ఈ అవకతవకలు? ఎన్నికల ప్రక్రియపైనా, వివిధ దశల్లో చోటుచేసుకున్న అక్రమాలపైనా ఫిర్యాదులొస్తే నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాల్సింది పోయి పార్లమెంటులో పెద్ద రాద్ధాంతం జరిగాక లీకులివ్వటం, అవి మరిన్ని సందేహాలకు తావీయటం అప్రదిష్ట కాదా? ఇందువల్ల తమ విశ్వసనీయత దెబ్బతింటుందన్న ఇంగితజ్ఞానం కూడా లేదా? ఓడిన రాజకీయ పార్టీలు మాత్రమే కాదు... సాక్షాత్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన ఎస్‌వై ఖురేషీ సైతం గతంలోనూ, ఇప్పుడు కూడా అనేక ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్నికల సంఘం తీరు సవ్యంగా లేదన్న అభిప్రాయం ప్రజల్లో బలపడుతున్నదని హెచ్చరించారు. కనుక ఆ సంస్థ ఇప్పటికైనా పారదర్శకతతో వ్యవహరించటం నేర్చుకోవాలి. తప్పును తప్పుగా ఒప్పుకోనే నిజాయితీ ప్రదర్శించాలి. లేనట్టయితే ప్రజానీకం దృష్టిలో దోషిగా మిగలక తప్పదు.




## ఇన్ఫోసిస్ వర్క్ ఫ్రమ్ హోమ్: కొత్త రూల్‌పై కన్ఫ్యూజన్..




దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఇటీవల వర్క్ ఫ్రమ్ హోమ్ .. ఆఫీస్ హాజరుకు సంబంధించిన కొత్త రూల్ జారీ చేసింది. తమ ఉద్యోగులు నెలలో కనీసం 10 రోజులు ఆఫీసుకు హాజరుకావాలని కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులు అవసరమయ్యే ఉద్యోగులు గందరగోళంలో ఉన్నారు. దీనికి సంబంధించి ఇన్ఫోసిస్ స్పష్టత ఇచ్చింది.

### ఉద్యోగుల్లో గందరగోళం

ఒక ఉద్యోగి నెలలో కనీసం 10 రోజులు ఆఫీసు నుండి పనిచేయకపోతే "సిస్టమ్ ఇంటర్వెన్షన్"కు దారితీస్తుందని కంపెనీ ప్రకటించింది. అయితే ఈ పదం వాడకం ఉద్యోగుల్లో ఆందోళనకు దారితీసింది. ఏదైనా అత్యవసర కారణం లేదా ఉన్నతాధికారుల అనుమతితో వర్క్ ఫ్రమ్ హోమ్ తీసుకుంటే, అది యాప్‌లో నమోదు కాకపోతే తమ సెలవు కోతకు గురవుతుందని ఉద్యోగులు ఆందోళన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంప్లాయీ యాప్ పై స్పష్టత వచ్చింది.

### మేనేజర్ అప్రూవల్ తప్పనిసరి

ఇన్ఫోసిస్ ఉద్యోగులు తమ హాజరును యాప్‌లో నమోదు చేస్తారు. వర్క్ ఫ్రమ్ హోమ్ రిక్వెస్ట్‌లను ఈ యాప్ ఇకపై నేరుగా ఆమోదించదు. ఉద్యోగులు తప్పనిసరిగా తమ కార్యాలయంలో నెలకు 10 రోజులు హాజరు పంచ్ చేయాల్సి ఉంటుందని ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఉటంకిస్తూ ఎకనమిక్స్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఒక నెలలో అందుబాటులో ఉన్న మొత్తం వర్క్ ఫ్రమ్ హోమ్ రోజుల సంఖ్య, ఇప్పటికే ఉపయోగించిన రోజులు, అందుబాటులో ఉన్న రోజులను యాప్ చూపిస్తుంది. అదనపు డబ్ల్యూఎఫ్‌హెచ్ రోజులను మినహాయింపుగా చూపిస్తూ, వాటిని క్రమబద్ధీకరించాలని ఉద్యోగి తన మేనేజర్‌కు అప్రూవల్ రిక్వెస్ట్‌ను సమర్పించాల్సి ఉంటుందని యాప్‌లో అప్డేట్ చెబుతోంది. దేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ సంస్థ అయిన ఇన్ఫోసిస్‌లో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ కంపెనీలో సుమారు 3,23,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రిక్వెస్ట్‌ను ఆమోదించే లేదా తిరస్కరించే విచక్షణను మేనేజర్లకు ఇవ్వడంపైనా ఉద్యోగులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.


అమల్లోకి కొత్త హైబ్రిడ్ విధానం

ఇన్ఫోసిస్ కొత్త హైబ్రిడ్ విధానం మార్చి 10 నుంచి అమల్లోకి వచ్చింది. వర్క్ ఫ్రమ్ హోమ్ కోసం దరఖాస్తు చేసుకునే రోజుల సంఖ్యను పరిమితం చేస్తున్నట్లు, నెలలో కనీసం 10 రోజులు లేదా వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఆఫీసు నుండి పనిచేయాలని కంపెనీ ఫంక్షనల్ హెడ్స్ గత వారం ఒక ఇ-మెయిల్లో ఉద్యోగులకు తెలియజేశారు. ఈ కమ్యూనికేషన్ జాబ్ లెవల్ 5 (%జేయల్%5) అంతకంటే తక్కువ స్థాయి ఉద్యోగులకు వర్తిస్తుంది.

## దేశంలో టెలికాం యూజర్ల సంఖ్య ఎంతో తెలుసా..

### ట్రాయ్ డిసెంబర్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ: దేశీయంగా డిసెంబర్‌లో మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య గతంలో కంటే స్వల్పంగా పెరిగి 118.99 కోట్లకు చేరింది. నవంబర్‌లో ఇది 118.71 కోట్లుగా నమోదైంది. టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ విడుదల చేసిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం ఇటు మొబైల్, అటు ఫిక్స్‌డ్ లైన్ విభాగాల్లో జియో పెద్ద సంఖ్యలో కొత్త యూజర్లను దక్కించుకుంది. వైర్‌లెస్ యూజర్ల విభాగంలో, రిలయన్స్ జియో నికరంగా 39.06 లక్షలు, భారతి ఎయిర్‌టెల్‌కు 10.33 లక్షల మంది కొత్తగా జత కాగా వొడాఫోన్ 17.15 లక్షల మందిని కోల్పోయింది. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ వరుసగా 3.16 లక్షలు, 8.96 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోయాయి. ఈ విభాగంలో ప్రైవేట్ సంస్థల మార్కెట్ వాటా 91.92 శాతంగా ఉండగా, ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ వాటా కేవలం 8.08 శాతంగా ఉంది. మరోవైపు, వైర్‌లైన్ యూజర్ల సంఖ్య నవంబర్‌లో 3.85 కోట్ల నుంచి డిసెంబర్‌లో 3.92 కోట్లకు చేరింది. జియోకి 6.56 లక్షల మంది, భారతి ఎయిర్‌టెల్‌కు 1.62 లక్షలు, టాటా టెలికి 9,278 మంది యూజర్లు జతయ్యారు. బీఎస్ఎన్ఎల్ ఏకంగా 33,306 యూజర్లను, ఎంటీఎన్ఎల్ 14,054 మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోయాయి.



### బ్రాడ్‌బ్యాండ్ యూజర్లు 94.49 కోట్లు..

మొత్తం బ్రాడ్‌బ్యాండ్ యూజర్లు నవంబర్‌లో 94.47 కోట్లుగా ఉండగా, డిసెంబర్‌లో 94.49 కోట్లకు చేరింది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ సబ్‌స్క్రైబర్లు 47.65 కోట్లుగా, భారతి ఎయిర్‌టెల్ యూజర్లు 28.93 కోట్లు, వొడాఫోన్ ఐడియా 12.63 కోట్లు, భారత్ సంచార్ నిగమ్ 3.53 కోట్లు, ఎట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ యూజర్లు 22.7 లక్షల మంది ఉన్నారు. బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్లో 50.43 శాతం వాటాతో జియో అగ్రస్థానంలో ఉండగా, భారతి ఎయిర్‌టెల్ (30.61 శాతం), వొడాఫోన్ ఐడియా (13.37 శాతం) తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

## మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్.. స్టార్‌లింక్‌తో జియో ఒప్పందం

శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను భారతదేశంలో ప్రవేశపెట్టడానికి రిలయన్స్ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) ఎలన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ సహకారం డిజిటల్ అంతరాన్ని పూడ్చడంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మారుమూల, సరైన డిజిటల్ కనెక్టివిటీలేని ప్రాంతాల్లో కమ్యూనికేషన్ సేవలను అందించేందుకు తోడ్పడుతుందని నమ్ముతున్నారు. ఇప్పటికే ఎయిర్‌టెల్ కూడా దేశంలోని తన వినియోగదారులకు స్టార్‌లింక్ సేవలు అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకుంది. భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ప్రారంభం కావాలంటే రెగ్యులేటరీ అనుమతులు అవసరమవుతాయి. అందుకోసం కంపెనీ ట్రాయ్ వద్ద అనుమతులకు అవసరమైన పత్రాలు దాఖలు చేసింది. దీనిపై తుది నిర్ణయం వెలువడకముందే దేశీయ టెలికాం కంపెనీలు స్పేస్‌ఎక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం దేశంలోని అన్ని ప్రాంతాల్లోని కస్టమర్లకు మెరుగైన కనెక్టివిటీని అందించేందుకు చేస్తున్న కృషిని హైలైట్ చేస్తుంది. జియో ఫైబర్, జియోఎయిర్ ఫైబర్ వంటి ప్రస్తుత బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులను స్టార్‌లింక్ భర్తీ చేయనుంది. సాంప్రదాయ ఫైబర్ నెట్‌వర్క్‌లు విస్తరించే అవకాశం ఉన్న ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకుంది. విస్తృతమైన రిటైల్ నెట్‌వర్క్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా స్టార్‌లింక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జియో యోచిస్తోంది. అందుకు అవసరమైన ఇన్‌స్టలేషన్, యాక్టివేషన్, సర్వీస్ అవసరాలకు అనుగుణంగా కస్టమర్ సపోర్ట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తుంది. వినియోగదారులకు సరసమైన, విశ్వసనీయమైన బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు కంపెనీ పేర్కొంది. రిలయన్స్ జియో గ్రూప్ సీఈఓ మాథ్యూ ఊమెన్ ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ..'జియో బ్రాడ్‌బ్యాండ్ ఎకోసిస్టమ్‌లో స్టార్‌లింక్‌ను అనుసంధానించడం ద్వారా కనెక్టివిటీని విస్తరిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత యుగంలో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అవకాశాలను పెంచుతున్నాం' అన్నారు. స్పేస్‌ఎక్స్ ప్రెసిడెంట్, సీఓఓ గ్విన్ షాట్వెల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ భారతదేశ డిజిటల్ కనెక్టివిటీని విస్తరించడానికి జియోతో కలిసి పనిచేయడం పట్ల ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపారు.

ఇది చదవండి: ఎస్‌బీఐ యూపీఐ సేవల్లో అంతరాయం

### షరతులకు అంగీకారం

దేశంలో శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు సంబంధించిన షరతులను స్టార్‌లింక్ అధికారికంగా ఇప్పటికే అంగీకరించింది. ఈ సేవలు ప్రారంభించేందుకు అవసరమైన లైసెన్స్ పొందడానికి భారత ప్రభుత్వం విధించిన నియమాలకు కట్టుబడి ఉంటానని తెలిపింది. స్టార్‌లింక్ భారత్‌లో ప్రవేశించేందుకు ఇది కీలక పరిణామమని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలోని మారుమూల ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని అందించాలని స్టార్‌లింక్ ఎప్పటినుంచో యోచిస్తోంది.

### యూజర్ డేటాను దేశంలోనే నిల్వ చేసేలా..

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కంపెనీ మొత్తం యూజర్ డేటాను దేశంలోనే నిల్వ చేయాల్సి ఉంటుంది. అవసరమైనప్పుడు ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో ఈ సమాచారాన్ని నిర్ధారించుకోవాలి. దీనికి స్టార్‌లింక్ అంగీకరించింది. అయితే ఇటీవల టెలికమ్యూనికేషన్స్ విభాగానికి (%డీఓటీ%) రాసిన లేఖలో స్టార్‌లింక్ కొన్ని షరతులను సడలించాలని అభ్యర్థించింది. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత కాలక్రమేణా వాటిని పాటించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# యోగా గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**నగరంలోని 65వ వార్డు సచివాలయం పరిధిలో యోగాంధ్ర ర్యాలీలో పాల్గొని ఇంటింటికి వెళ్లి**

**యోగా గురించి అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**




అనంతపురం, : యోగా గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని 65వ వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి యోగా గురించి జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామస్థాయిలో, వార్డు స్థాయిలో, హాబిటేషన్ల స్థాయిలో, అన్ని నివాస ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి సచివాలయ స్థాయిలో సచివాలయ ఉద్యోగులు ఆ సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు యోగా గురించి అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీలను నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ యోగాని ప్రాక్టీస్ చేయాలని వారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ డా.పావని, ఎస్ఈ చంద్రశేఖర్, తహసీల్దార్ హరికుమార్, స్థానిక కార్పొరేటర్లు చంద్రమోహన్ రెడ్డి, శేఖర్ బాబు, ఫుడ్ కంట్రోల్ అధికారి, ఆయుష్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి రెండు రోజుల పర్యటన.

**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.**





ధర్మవరం రూరల్ : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ అనంతపురం ,ధర్మవరం నియోజకవర్గము లలో ఈనెల 10వ 11వ తేదీలలో రెండు రోజులపాటు పర్యటిస్తారని నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ....... జూన్ 10 మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు తాడిమర్రి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించుట,ఉదయం 11:30 నిమిషాలకు తాడిమర్రి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన పబ్లిక్ హెల్త్ యూనిట్ బ్లాక్ ప్రారంభించుట, మధ్యాహ్నం 12:30 నిమిషాలకు అనంతపురం యెర్రా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుచేసిన ఏబీవీపీ అభయస వర్గం సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. రెండవ రోజు: జూన్ 11 బుధవారం ఉదయం 6:30 నిమిషాలకు ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ లో యోగా కార్యక్రమంలో పాల్గొనుట,ఉదయం 11:30 నిమిషాలకు గొట్లూరు గ్రామంలో వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనుట, మధ్యాహ్నం 1:00 గంటకు ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు అని తెలిపారు. కావున మంత్రి పర్యటనలో ప్రజలు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ భూములను గుర్తించండి.

**శ్మశాన వాటికకు తప్పనిసరిగా స్థలాలు సేకరించండి.**

**మండల తహసిల్దార్లకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశం.**

**పుట్టపర్తిలో రెవిన్యూ సబ్ డివిజన్ కార్యాలయంలో**

**ఆర్డీఓ ప్రత్యేక ఛాంబర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను సత్వర్యమే గుర్తించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆయా మండల తహసిల్దార్లకు సూచించారు. పుట్టపర్తి లోని రెవెన్యూ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఛాంబర్ ను సోమవారం ఆర్డీఓ సువర్ణ తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఆర్డీవో ప్రత్యేక ఛాంబర్ లో నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల తహసిల్దార్లతో ఆర్డిఓ సువర్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెవిన్యూ సమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని ఎమ్మెల్యే సూచించారు.అంతేకాకుండా అత్యంత ప్రధానంగా స్మశాన వాటికలకు స్థలాలు వెంటనే గుర్తించాలని సూచించారు. రెవిన్యూ పరంగా ప్రజల నుంచి అనేక పిర్యాదులు వస్తున్నాయని వాటికి స్థానికంగా ఆయా మండలాల పరిధిలో తహశీల్దార్లు ,రెవిన్యూ అధికారులు సమన్వయంతో పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఎంతో జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ఒక మండల మేజిస్ట్రేట్ గా తహశీల్దార్లు ప్రజలకు న్యాయ నిర్ణేతలుగా పనిచేయాల్సి ఉంటుందనీ , ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని హెచ్చరించారు. మనమంతా ప్రజలకు జవాబుదారిగా పనిచేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రజలకు రెవిన్యూ పరంగా ఎలాంటి వివాదాలకు తావులేకుండా పనిచేయాల్సిన బాధ్యత ఆయా మండల తహసిల్దార్ లపై ఉందని సూచించారు. అందరం కలిసికట్టుగా ప్రజల కోసం పనిచేద్దామని ఆర్డిఓ పిలుపునిచ్చారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులను ముందు తీసుకెళ్లే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన 6 మండలాల తహసీల్దారులు అనంత ఆచారి ,రామ్నాథ్ రెడ్డి రంగనాయకులు, షాబుద్దీన్ , రామాంజనేయులు, కళ్యాణ్ తో పాటు పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు

# యోగాతోనే మనిషికి ఆరోగ్యం

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




పుట్టపర్తి : యోగాతోనే మనిషి జీవితానికి ఎంతో ఆరోగ్యకరమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని సత్యమ్మ ఆలయం ప్రక్కన ఉన్న ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన యోగేంద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యోగా వల్ల ప్రతి మనిషికి ఎంతో ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. యోగా చేయడం వల్ల మనిషి ప్రశాంతంగా ఉండడమే కాకుండా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం యోగాను దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందని ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం యోగాంధ్రగా సుమారు నెలరోజులపాటు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి పరిస్థితుల్లో ప్రతి మనిషి ఆయా రంగాల్లో ఎన్నో ఒత్తిళ్లకు గురై మానసిక ప్రశాంతతను కోల్పోతున్నారని ఇలాంటి తరుణంలో యోగా ఒక్కటే పరిష్కార మార్గమన్నారు ప్రతి ఒక్కరు యోగాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. అనంతరం కొంతమంది చిన్నారులు యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నాటిక ద్వారా ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన యోగ ఆసనాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ఎమ్మెల్యే ప్రశంసించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ , సోషియల్ వెల్ఫేర్ డిడి శివ రంగ ప్రసాద్ ,యోగ మాస్టర్ నారాయణరెడ్డి కృష్ణ ధనుంజయ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# అనంత మెడికల్ కళాశాలలో యోగాంధ్ర

**యోగాతోనే ఒత్తిడికి ఉపశమనం**

**మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్**

**ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**

**యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ జిల్లా వైద్య శాఖ**

**అధికారి డాక్టర్ ఇ.బి.దేవి**



అనంతపురం : భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెల రోజులపాటు మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమం ను జిల్లా గౌరవ కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ డాక్టర్ వి వినోద్ కుమార్ పర్యవేక్షణలో మెడికల్ కళాశాల ఆడిటోరియం ఆవరణంలో ఘనంగా జరిగింది. మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వివేకానంద యోగ కేంద్ర, జిల్లా ఆయుష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రఖ్యాత యోగ గురువులు ఎర్రంశెట్టి ఆంజనేయులు, డాక్టర్ రిచా రెడ్డి ల ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్ ఆసనాలను, ప్రాణాయామాలను వైద్య విద్యార్థులతో, డాక్టర్లతో, వివేకానంద యోగ కేంద్ర సభ్యులతో వేయించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ యోగ ఒత్తిడి ఉపసమనమునకు ఉపయోగపడుతుందని, భారతదేశ వారసత్వ సంపద యోగా అని గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ప్రపంచంలోని 175 దేశాలు అత్యంత ఘనంగా ఈ నెల 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోబోతుందని, దీనికి ముందస్తుగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యోగేంద్ర కార్యక్రమం ద్వారా విస్తృతమైన అవగాహనను ప్రజలందరికీ, పల్లె గ్రామాలకు కూడా విస్తరించి యోగతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేస్తున్నారని తెలిపారు. జిల్లా వైద్య శాఖ అధికారి యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ గారి ఆదేశాల మేరకు ప్రతిరోజు ఒక్కో శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అనంతనగరంలోని ప్రజలందరికీ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులకు దీనిపైన అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈరోజు ఈ కార్యక్రమాన్ని మెడికల్ కళాశాల ప్రభుత్వ సర్వజన వైద్యశాల సిబ్బంది ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హౌస్ సర్జన్ డాక్టర్ యశ్వంతి రాయల్ ప్రదర్శించిన యోగ అభినయాలు అందరిని మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సహాయ ఆర్ ఎం ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆత్మరామ్, డాక్టర్ కె ఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ మనోరంజన్ రెడ్డి, డాక్టర్ ఉమామహేశ్వరరావు, వివేకానంద యోగ కేంద్ర అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ డాక్టర్ లాల్య నాయక్, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది యుగంధర్,త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

**అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకోవాలి**

**విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలి**

**షైనింగ్ స్టార్స్ - 2025**

**కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోండి..**

**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**







అనంతపురం : విద్యార్థులకు చదువుతో పాటు క్రమ శిక్షణ ఎంతో అవసరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగరంలోని జిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో ఆమె జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. షైనింగ్ స్టార్స్ కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్ లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేసి వారిని సన్మానించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని, ఇందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా పదవ తరగతి, ఇంటర్ లో మంచి మార్కులు వచ్చిన వారిని గుర్తించి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కొంతమంది పిల్లలు తమ తండ్రులు చనిపోయినా తమ మేనమామ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుకుంటున్నామని తెలపడం పట్ల చాలా బాధ కలుగుతోందని, తమ పిల్లలు కూడా వాళ్ల నాన్న చనిపోయినా కూడా అత్తమామల వల్ల డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని, తండ్రి చనిపోతే చదవడం చాలా కష్టమన్నారు. విద్యార్థులు వెనుకడుగు వేయకుండా బాగా చదువుకుని పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదని, అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకొని ముందుకు పోవాలన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.మరోవైపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఇంటర్మీడియట్ కళాశాలలు ఈనెల 2వ తేదీ మొదలు కాగా, పాఠశాలలు ఈనెల 12వ తేదీన మొదలవుతున్న ముందు షైనింగ్ స్టార్స్ కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ కూడా అధికారికంగా జిల్లా స్థాయిలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన ప్రకారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాలో ఉన్న ఇతర పిల్లలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. ఇతర విద్యార్థులలో కూడా చదువు పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. జిల్లాలో చాలామంది పిల్లలు పెద్దపెద్ద సాధనలు చేశారని, స్టేట్ టాపర్స్ ఉన్నారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో జరిగే పరీక్షలలో కూడా జిల్లా నుంచి 4, 5వ ర్యాంకులను తీసుకురావడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ఉపయోగించుకున్నారని, తల్లిదండ్రులు లేకుండా ఎన్నో కష్టాలు ఎదుర్కొని సాధనలో చేయాలని పలువురు దృక్పథంతో విద్యార్థులు ఉన్నారని, పరీక్షలలో మంచి మార్కులను తెచ్చుకొని షైనింగ్ స్టార్స్ గా నిలిచారన్నారు. ఇంతవరకు చేసిన దానికి ఈరోజు సన్మానిస్తుంటే, రాబోయే రోజుల్లో మీరు ఏం చేస్తారు అనేది కూడా ముఖ్యమని, విద్యార్థులు అంతా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారని, తల్లిదండ్రులు

# షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలి

**విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంచాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకోవాలి**

**విద్యార్థులు ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదు**


**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**







అనంతపురం, : నగరంలోని జిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు.. తమతో పాటు చదువుతున్న ఇతర విద్యార్థులకు కూడా షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని 3వ రోడ్డులో ఉన్న జిఆర్ ఫంక్షన్ హాల్ (గార్డెన్స్) లో విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఇంటర్మీడియట్ కళాశాలలు ఈనెల 2వ తేదీ మొదలు కాగా, పాఠశాలలు ఈనెల 12వ తేదీన మొదలవుతున్న ముందు షైనింగ్ స్టార్స్ కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ కూడా అధికారికంగా జిల్లా స్థాయిలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన ప్రకారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాలో ఉన్న ఇతర పిల్లలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. ఇతర విద్యార్థులలో కూడా చదువు పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. జిల్లాలో చాలామంది పిల్లలు పెద్దపెద్ద సాధనలు చేశారని, స్టేట్ టాపర్స్ ఉన్నారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో జరిగే పరీక్షలలో కూడా జిల్లా నుంచి 4, 5వ ర్యాంకులను తీసుకురావడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ఉపయోగించుకున్నారని, తల్లిదండ్రులు లేకుండా ఎన్నో కష్టాలు ఎదుర్కొని సాధనలో చేయాలని పలువురు దృక్పథంతో విద్యార్థులు ఉన్నారని, పరీక్షలలో మంచి మార్కులను తెచ్చుకొని షైనింగ్ స్టార్స్ గా నిలిచారన్నారు. ఇంతవరకు చేసిన దానికి ఈరోజు సన్మానిస్తుంటే, రాబోయే రోజుల్లో మీరు ఏం చేస్తారు అనేది కూడా ముఖ్యమని, విద్యార్థులు అంతా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారని, తల్లిదండ్రులు కూడా మీ పిల్లలు భవిష్యత్తులో ఏం కావాలి అనుకుంటున్నారో ఆ కలలు నిజమవుతాయన్నారు. డ్రీమ్ వాల్ కు సంబంధించి చాలామంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారి, పోలీస్, ఐపీఎస్ అధికారి, కంపెనీకి సీఈవో కావడం లాంటివి పెట్టారని, పిల్లలు వినూత్నంగా వివిధమైన ఆలోచనలను చేయాలన్నారు. వాస్తవికత, సృజనాత్మకత అనేది చాలా ముఖ్యమని, అందరూ ఒకే బాటలో కాకుండా తమ ప్రత్యేకత ఏంటి అనేది ఆలోచించాలన్నారు. గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించి టీచర్లను పెట్టి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఆడపిల్లలు బాగా చదవాలన్నది ఎమ్మెల్యే గారి ఆలోచన అని అన్నారు. మంత్రి నారా లోకేష్ కొత్త ఆలోచనలతో ఉన్నారని, పాఠశాలల రేషనలైజేషన్ ఎక్సర్సైజ్ పూర్తయిందని, బదిలీలు జరుగుతున్నాయని, డీఎస్సీ పరీక్షలను కూడా




ప్రభుత్వ మొదలుపెట్టిందని, అనంతపురం జిల్లాలో పరీక్షల జరుగుతున్నాయని, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో ప్రొడక్టివిటీ, క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ బాగుండాలని చర్యలు తీసుకోవడం జరుగుతోందని, విద్యాశాఖ అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. షైనింగ్ స్టార్స్ ఇతర పిల్లలకు ఒక దిక్సూచిగా, గైడింగ్ స్టార్స్ గా ఉండాలన్నారు. ఇప్పుడు టెక్నాలజీ మీ చేతిలో ఉందని, సమయం ఎక్కువగా ఉందని, సమయాన్ని ఏం చేయాలో అర్థం కాక ఫోన్ చూడడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఫిజికల్ యాక్టివిటీలు చేయాలని, యోగా చేయాలని, సమయాన్ని దుర్వినియోగం చేసుకోరాదన్నారు. అందరూ దినచర్య, టైం టేబుల్ ఏర్పాటు చేసుకోవాలని, డాక్యుమెంటరీ లను చూస్తే ఐఏఎస్ అవుతారని, సోషల్ మీడియాలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రధానమంత్రిని ఫాలో కావాలని, ప్రతి ఒక్కరూ తమ డైరెక్షన్ సరిదిద్దుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని, ఇందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా పదవ తరగతి, ఇంటర్ లో మంచి మార్కులు వచ్చిన వారిని గుర్తించి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కొంతమంది పిల్లలు తమ తండ్రులు చనిపోయినా తమ మేనమామ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుకుంటున్నామని తెలపడం పట్ల చాలా బాధ కలుగుతోందని, తమ పిల్లలు కూడా వాళ్ల నాన్న చనిపోయినా కూడా అత్తమామల వల్ల డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని, తండ్రి చనిపోతే చదవడం చాలా కష్టమన్నారు. విద్యార్థులు వెనుకడుగు వేయకుండా బాగా చదువుకుని పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఎవరూ ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదని, అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకొని ముందుకు పోవాలన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ షైనింగ్ స్టార్స్ కింద సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం షైనింగ్ స్టార్స్ కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్ లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేసి వారిని సన్మానించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కేఎల్ఎన్.మూర్తి, కురబ సంఘం డైరెక్టర్ కాటమయ్య, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆయా శాఖల అధికారులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,

## కుక్క కరిచిందని ఆసుపత్రికి వెళ్తూ
# రోడ్డు ప్రమాదంలో తాతా, మనవడు మృతి...



కామారెడ్డి ,: కుక్క కరిచిందని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం బయలుదేరిన తాతా, మనవాడిని రోడ్డు ప్రమాదంలో బస్సు యాక్సిడెంట్ అయి మృతి చెందిన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. రాజంపేట ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుండారం నుండి కామారెడ్డికి కుక్క కరిచిందని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై సిద్ధిరాములు తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే ఆర్టీసీ బస్సు టీవీఎస్ ఎక్సెల్ ను ఢీకొనగా ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఒకరు దోమకొండ నడిపి సిద్ధిరాములు (50 ) కాగా మరొకరు మనువడు శ్రీహాస్ (04) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రస్తుతానికి పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. బస్సు టైరు కిందనే మృతులు టీవీఎస్ ఎక్సెల్ ఇరుక్కుని ఉన్నాయి. పోలీసులు క్రేన్ సహాయంతో మృతదేహాలను బయటకు తీసినట్లు ఎస్సై తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## భారీ వర్షానికి కూలిన
# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరి గోడ ...



కామారెడ్డి , : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాత్రి రెండిటి నుండి కురుస్తున్న భారీ వర్షానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరి గోడ కూలిపోయింది. రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి కళాశాల మైదానంలోని నిలిచిన నీరు మొత్తం మైదానం వెనుక భాగం వైపు ఉన్న కాలనీలోకి వర్షపు నీరు చేరింది. ప్రహరీ గోడ దిగివన ఉండడంతో నీరంతా ఒక్క చోటికి చేరింది. రోడ్డుపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ గోడ కూలిపోవడంతో అటు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి జెసిబి సహాయంతో శిథిలాలను తొలగించారు. ఆ రోడ్డు మెడికల్ కళాశాలకు దారిగా ఉండేది. మున్సిపల్ అధికారులు స్పందించిన తీరును కాలిని వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# అదుపుతప్పి ధాన్యం లారీ బోల్తా...



కామారెడ్డి : సోమవారం సాయంత్రం బాన్సువాడ వైపు నుండి నిజామాబాద్ వైపు బియ్యం లోడుతో వెళ్తుంది. సదాశివ నగర్ మండలం లింగంపల్లి స్టేజి వద్దకు రాగానే లారీ స్పీడుకు అదుపుతప్పి బోల్తా కొట్టింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. లారీ యజమాని అక్కడికి చేరుకొని ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా జెసిబి సహాయంతో లారీని పక్కకు తీయించారు.

## సింధు జలాల ఒప్పందం
# నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్


పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

సింధు నదీ వ్యవస్థ నుంచి నీటి విడుదలలో 13.3 శాతం కోత

పాక్ పంజాబ్‌లో ఖరీఫ్ పంటలపై ప్రభావం

ఒప్పందం పునఃపరిశీలించాలని కోరుతూ భారత్‌కు పాక్ నాలుగుసార్లు లేఖలు

వర్షాకాలంలో వరద సమాచారం అందక పాక్‌కు ముంపు ముప్పు పెరిగే అవకాశం



పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకున్న కఠిన నిర్ణయంతో పాకిస్థాన్ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో, ఇప్పటికే నీటి కొరతతో అల్లాడుతున్న పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు సింధు నదీ వ్యవస్థ నుంచి అందే నీటిలో భారీగా కోత పడింది. జూన్ 5న సింధు బేసిన్ నుంచి పాక్ డ్యామ్‌లకు 1,24,500 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదలైందని, గత ఏడాది ఇదే సమయానికి ఇది సుమారు 1,44,000 క్యూసెక్కులుగా ఉందని పాకిస్థాన్ ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ (ఐఆర్ఎస్ఏ) నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన నీటి విడుదలలో ఏడాది ప్రాతిపదికన 13.3 శాతం తగ్గుదల నమోదైంది. ఈ నీటి కొరత ఖరీఫ్ పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్‌లోని సింధు నదీ వ్యవస్థకు అనుసంధానించిన నదులు, జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయని, దీంతో అక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ ఏకే బజాజ్ తెలిపారు. సాధారణంగా జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో పాక్ పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని, అప్పటివరకు ఈ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటన అనంతరం భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం రావి, జీలం, సింధు నదులు పాకిస్థాన్‌కు కేటాయించబడినప్పటికీ, అవి భారత్ గుండా ప్రవహించి పాక్‌లోకి వెళతాయి. సట్లెజ్, బియాస్, చీనాబ్ నదులపై భారత్‌కు హక్కులున్నాయి. పశ్చిమ నదుల జలాలను కూడా పాక్‌కు నష్టం వాటిల్లకుండా వాడుకునే హక్కు భారత్‌కు ఉంది. ఒప్పందం నిలిపివేతతో పశ్చిమ నదుల ప్రవాహాన్ని భారత్ కొంతవరకు నియంత్రించగలుగుతోంది. అంతేకాకుండా, నదుల నీటిమట్టంపై భారత్ సమాచారం పంచుకోకపోవడంతో వర్షాకాలంలో పాకిస్థాన్‌కు వరద ముప్పు కూడా పెరిగిందని ఏకే బజాజ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, సింధు జలాల ఒప్పందంపై తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటికే నాలుగుసార్లు భారత్‌కు లేఖలు రాసింది. పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజా ఈ లేఖలను భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపగా, వాటిని విదేశాంగ శాఖకు పంపించారు. అయితే, పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపేంతవరకు ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండబోదని భారత్ స్పష్టం చేసింది.

# సీఎం చంద్రబాబు విజన్-2047 యాక్షన్ ప్లాన్ తో రాష్ట్ర భవిష్యత్ మారనుంది

ఆయన స్ఫూర్తితోనే రాప్తాడు


నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం

సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో

కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు మండల కేంద్రంలో యోగాంధ్ర ర్యాలీ

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్న సునీత



అనంతపురర్ : ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని నియోజకవర్గాల్లో చేపట్టిన 2047-విజన్ యాక్షన్ ప్లాన్ రాష్ట్ర భవిష్యత్తును మార్చనుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశాన్ని ఆమె అధికారులతో విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యంత్రి చంద్రబాబు ఎంతో దూర




%ఖ%దృష్టితో ఆలోచిస్తున్నారని.. రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి ఎలా ఉంటుందో చూస్తారన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ లు ఏర్పాటు చేస్తున్నారని.. అందులో భాగంగా దాదులూరులో ఇప్పటికే ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించామన్నారు. రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు చెప్పారు. వైసీపీ నాయకుల హయాంలో జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెళ్లగొట్టారని.. ఈ స్థానంలో గార్మెంట్స్ పరిశ్రమను తీసుకురావాల్సి ఉందన్నారు. అలాగే పేరూరు జలాశయానికి నీరు తీసుకొస్తే.. వ్యవసాయం వృద్ధి సాధించడంతో పాటు పరిశ్రమలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. రాప్తాడు నియోజకవర్గం ఎక్కువ భాగం బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉందని.. రియల్ ఎస్టేట్, వ్యవసాయ రంగాలతోపాటు సోలార్ మరియు ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో రానున్న నాలుగేళ్లలో అనేక కార్యక్రమాలు చేపడుతామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

### యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి..
### ఎమ్మెల్యే సునీత పిలుపు

యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని.. యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా రాప్తాడులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నగరంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి రాప్తాడు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ఈ ర్యాలీ సాగింది. ఈకార్యక్రమంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నెల రోజులపాటు యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇటీవల చాలా మంది సరైన వ్యాయమం లేక అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. కనీసం రోజులో అరగంట పాటు యోగా చేయడం వలన ఎంతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం ఉంటుందన్నారు. యోగా అన్నది కేవలం పట్టణాల్లో వినిపిస్తుంటుందని.. కానీ గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించి యోగాతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేసేలే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాలు చేయాలని ఆదేశించారన్నారు. విద్యార్థుల దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి యోగా దైనందిన కార్యక్రమం కావాలని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# సాక్షి పత్రిక, టీవీని దేశం నుంచి బహిష్కరించాలి

భారతీ రెడ్డి కచ్చితంగా దీనిపై క్షమాపణ చెప్పాల్సింది

కూటమి పార్టీ నాయకుల డిమాండ్

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో

ఆందోళన చేపట్టిన నాయకులు

సాక్షి కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన

కూటమి నాయకులు

మధ్యలోనే అడ్డుకున్న పోలీసులు..

అక్కడే బైఠాయించి నిరసన





అనంతపురం : సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్న సాక్షి పత్రిక, టీవీని దేశం నుంచి బహిష్కరించాలని అనంతపురం జిల్లా కూటమి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్ డిబెట్ లో విశ్లేషకుడు కృషంరాజు వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అనంతపురం



అర్బన్ నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు సాక్షి కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. అప్పటికే అప్రమత్తంగా ఉన్న పోలీసులు సాక్షి కార్యాలయం వద్దనే వారిని అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డు పై బైఠాయించి ఆందోళనకు దిగారు. సాక్షి పత్రికకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళల్ని అవమానపరిచేలా కించపరిచేలా వ్యవహరించిన పార్టీ ఏదైనా ఉందంటే అది వైసీపీ మాత్రమేనన్నారు. గతంలో ఒక ఎమ్మెల్సీ చేసిన వ్యవహారం, గోరంట్ల మాధవ్ లాంటి వ్యక్తుల వీడియోలు ఇందుకు తార్కాణం అన్నారు. తాజాగా సాక్షి ఛానల్ చర్చలో విశ్లేషకుడంటూ కృష్ణంరాజు అనే సంస్కార హీనుడి అమరావతి మహిళల గురించి దారణంగా మాట్లాడితే సీనియర్ జర్నలిస్టు అని చెప్పుకునే కొమ్మినేని శ్రీనివాస్ నవ్వడం ఏంటని ప్రశ్నించారు. కూటమి గెలిచినప్పటి నుంచి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని.. కూటమి పార్టీల మధ్య విబేధాలు వచ్చేలా వ్యవహరిస్తున్నారన్నారు. ఇలాంటి పత్రికను పూర్తిగా దేశం నుంచి బహిష్కరించాలన్నారు. ఎంతో గొప్ప మనసుతో అమరావతి ప్రాంత మహిళలు తమ భూముల్ని త్యాగం చేస్తే.. వారిని వైసీపీ నాయకులు మొదటి నుంచి అవమానించేలా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు ఇంకా బరితెగించి.. సాక్షి ఛానల్ లైవ్ లో అమరావతి వేశ్యల రాజధాని అని మాట్లాడటం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే అమరావతి ప్రాంత మహిళలు వైసీపీ నాయకుల తీరుతో చాలా సార్లు అవమానపడ్డారన్నారు. ఇక ఇలాంటి వారిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొమ్మినేనిని అరెస్ట్ చేశారని.. కృష్ణంరాజును కూడా అరెస్ట్ చేసి తీహార్ జైలుకు తరలించాలన్నారు. అమరావతి ప్రాంతంలో వేశ్యలు ఉన్నారంటే.. అదే ప్రాంతం ఉంటున్న కృష్ణంరాజు భార్య, పిల్లలు కూడా అదే పని చేస్తున్నారా అని నిలదీశారు. ఇవాళ వారు చేసిన నీచమైన వ్యాఖ్యలకు మహిళా లోకం కన్నీరు పెట్టుకుంటోందన్నారు. కానీ భారతి రెడ్డి కనీసం చీమ కుట్టినట్టు కూడా వ్యవహరించడం లేదన్నారు. వైసీపీ నాయకులను 11సీట్లకు పరిమితం చేసినా వారికి సిగ్గు రావడం లేదన్నారు. ఇప్పటికైనా దీనిపై జగన్, భారతీరెడ్డిలు క్షమాపణ చెప్పకపోతే.. తాడేపల్లి ప్యాలెస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్ రెడ్డి, జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుత్తా ధనంజయ నాయుడు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మూర్తి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్, తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నగర కార్యదర్శి గోళ్ల సుధాకర్ నాయుడు, తెలుగు మహిళలు నాయుడమ్మ, కంటాదేవి, అయేషా, తెలుగుయువత నాయకులు బండి కాశీ విశ్వనాథ్, వేలూరు మారుతి నాయుడు, సరిపూటి శ్రీకాంత్, జస్వంత్ వ్యాస్, తెలుగుదేశం పార్టీ ఈడిగ నాగభూషణం, డాక్టర్ హరి, దాదా, సిరిశాల రాంబాబు, హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, బిల్డర్ రాము, జనసేన పార్టీ మహిళ నాయకులు జయమ్మ, అనసూయ, సరిత, శరణ్య, జ్యోతి, శైలజ బిజెపి జనసేన టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చైతన్య ప్రజ్వలనం




పద్యం ప్రాచీనం. ఎన్నికలు ఆధునికం. సాహితీ ప్రవీణుడైన కవి ఏనుగు నరసింహారెడ్డి ఈ రెండింటికీ తన కవితా ప్రతిభతో వారధి కట్టి ప్రజలను చైతన్య శిఖరపు అంచులదాకా నడిపిస్తాడు. ప్రజల భాషలో పద్యాలను సరికొత్తగా మెరిపిస్తాడు. తన తెలంగాణ మట్టితల్లి మాటల నుడికారపు సొంపులతో ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటు విలువను బోధపరుస్తాడు. ప్రస్తుత సమాజపు ఎన్నికల తీరు తెన్నులను పాఠకులకు త్రీడీ చిత్రంగా చూపిస్తాడు. 'ఏడుకోలల బాయి' అనే ఎన్నికల శతకంలోకి పాఠకులను దింపి వారి హృదయాల్లో చైతన్య జల్లులను కురిపిస్తాడు. సాధారణంగా కవి కంటి ముందు కదలాడిన దృశ్యం, ఆ కవి అనుభవంలోని ఒక విషయ ప్రభావం పద్యం, కథ, కవిత లేదా ఇతర ఏదైనా సాహితీ రూపకంగా ఆవిర్భవిస్తుంది. అంతటితో ఆగిపోక ఆ సాహితీ రూపకం ప్రభావం సంఘం మీద కూడా పడుతుంది. తద్వారా అజ్ఞానావస్థలో ఉన్న ప్రజానీకంలో జ్ఞానాన్ని ప్రజ్వలిస్తుంది. కవిగా, ప్రజాసేవకుడిగా, అడిషనల్ కలెక్టర్‌గా ఎదిగిన క్రమంలో ఏనుగు నరసింహారెడ్డి తన అనుభవంలోకి వచ్చిన వివిధ అంశాల నుంచి వారిలో పెంపొందిన భావ సముదాయం శక్తివంతమైనది. అది కవి చుట్టూ ఉన్న సమాజానికి ఎంతో శ్రేయోదాయకమైనది. ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ ప్రజలకు, నాయకులకు సరైన దిశా నిర్దేశం చేస్తూ నూతన సమాజ నిర్మాణానికి మార్గం చూపిందీ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. పారిశ్రామిక విప్లవం, జమీందారీ వ్యవస్థను పెకిలించింది. సమాజాన్ని అనేక విధాలుగా ముందుకు తీసుకువెళ్లింది. రాజులు, జమీందారుల కాలం పోయింది. రాజకీయ అధికారం ప్రజలకు, ప్రజలచే ఎన్నుకోబడిన వారి సొంతమైంది. వ్యవసాయరంగం నుంచి పారిశ్రామికరంగం వైపు మానవ వనరుల ప్రయాణం విస్తృతమైంది. పెట్టుబడిదారీ విధానానికి దారులు తెరుచుకున్నాయి. నగరీకరణ, ఆధునీకీకరణలతో ఆర్థిక వ్యవస్థలో పెనుమార్పులు వచ్చాయి. నూతన భావాలు, ఆదర్శాలు మొలకెత్తాయి. ఫలితంగా కాలక్రమంలో ప్రజాస్వామ్య భావన పురుడు పోసుకున్నది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల పరిధి పెరిగింది. ప్రజల కొరకు, ప్రజల యొక్క, ప్రజల చేత ఏర్పడే ప్రభుత్వంగా వ్యవస్థ రూపొందింది. ఈ వ్యవస్థకు ఎన్నికలు మూలస్తంభమయ్యాయి. పౌరులకు ఓటు హక్కు కల్పించబడి తద్వారా పాలకుడు ఎన్నుకోబడుతున్నాడు. కాకపోతే ఇక్కడ ప్రజల కోసం ఎన్నుకోబడుతున్న ప్రజా ప్రతినిధులు పలురకాల పార్టీలకు చెంది ఉండటం ఫలితంగా ప్రజా ప్రభుత్వం, పార్టీ ప్రభుత్వంగా వ్యవహరించడం సర్వకాలావస్థల్లోనూ చూస్తూ ఉన్నాం. ఫలితంగా ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతున్నది. ప్రస్తుత వ్యవస్థలో ఎన్నికలు ఒక ఆట. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజల నెత్తిన కుచ్చుటోపీలు పెట్టి, వారిని లాలిస్తుందో, పాలిస్తోందో తెలియని సందిగ్ధకర రాజకీయ పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి. ఆ ఆవేదనల నుంచి పుట్టుకొచ్చినదే ఈ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. ఈ శతకంలో లేనిదేది ఎన్నికల్లో లేదు. ఒక్కో పద్యాన్ని చదువుకుంటూ పోవడం తప్ప ఇంకేదో కొత్తగా విశ్లేషించాలని విమర్శకుడికీ అనిపించదు. మచ్చుకు ఈ పద్యం చూస్తే "ఓటరా! పరికించి ఒకసారి చూడరా/ అభ్యర్థి అనువాడి లభ్యచరిత/ పౌరుడా! క్యాండేటు పల్కులన్ ఆలించు/ సత్యమ్ము ఎంతొ? అసత్యమెంతొ?/ వారు జేసెడి గొప్ప వాగ్దానముల లిస్టు/ ఓర్పుగా చూడోయి తీర్పునివ్వ/ మాటకూ చేతకూ మాలావు దూరాలు/ పెట్టువాడిని కనిపెట్టి చూడు/ మనల జేరిన యపుడన్న మాట తీరు/ మనము వెళ్లిన వేళలో మడత బడుట/ లేని వాడెవ్వడో గాంచు లెక్కలేసి/ అతనికిచ్చేయి నీ ఓటు అదిరిపోవు!/ మాయమాటల హామీల మర్మమెరిగి/ గుర్తులేకుండా ఓటెట్ల గుద్దుతావు?/ ఓరి ఎంకన్న! దోస్తుగా! ఒర్లుబోతు!/ ఒక్కమాటన్న వినవార! తిక్కలోడ!" ఓటరుకు అందించాల్సిన చైతన్యాన్ని అక్షరమక్షరంలో కవి ఒలికించాడు. ఎన్నికలు వచ్చినయంటే నేతలు చెప్పే మాటలకు, చేసే వాగ్దానాలకు అంతూ పొంతూ ఉండదు. కానీ పౌరుడు వివేచించగలగాలని కవి భావించాడు. ఇలాంటి పద్యాలను చదువుతున్నప్పుడు, ఆ భావాన్ని నెమరువేసుకుంటున్నప్పుడు నరసింహారెడ్డిలో దార్శనికుడు, మానవవాది ఎం.ఎన్.రాయ్ కనిపిస్తారు. ఒక విధంగా కవి ఏనుగు కూడా ప్రజాభివృద్ధిని కాంక్షిస్తూ రెండు పార్టీలు చాలదా? ప్రజలు అభివృద్ధి పథంలో నడవడానికి అని ఉద్బోధిస్తాడు. సంఘ సం స్కరణను గట్టిగా సంకల్పిస్తూ నరసింహారెడ్డి రచించిన పద్యాలు పాఠకుల్లోనే కాదు, ఏలికల్లో నూ, ప్రజలందరి హృదయాల్లోనూ నిలిచిపోతాయి. 'కవిత్వం కవిత్వం కోసం కాదు, అది సమాజ హితం కోసం అని నమ్మినవాడు' అని నరసింహారెడ్డిని ఉద్దేశించి గుడిపాటి ప్రస్తావించిన మాటలు, 'ఈ శతకం కవితా మ్యానిఫెస్టో' అన్న ఆచార్య ఎస్.రఘు మాటలు అక్షర సత్యాలు.

# కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి





ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇల్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

# మారుతి కార్ల ధరలు మరింత పైకి

4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ




కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

### మహీంద్రా, ఎంజీ కూడా..

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.

# బంగారం కడ్డీలపై హాల్‌మార్కింగ్!




బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా కొనుగోలుదారులకు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతో ఈ హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ రంగం లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్ల క్రితం అమలులోకి వచ్చిన హాల్‌మార్కింగ్ విధానంతో 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్ వేసుకున్నట్లు తెలిపారు. 2023లో 44 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ బంగారు, ఆభరణాల మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం ఎగుమతి కలిగిన భారత్..మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 3.5 శాతంగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు 1.95 లక్షల రిజిస్ట్రర్డ్ జ్యూవెల్లర్లు హాల్‌మార్కింగ్ ఆభరణాలను విక్రయిస్తున్నారు.

# త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరంగబోతంన్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

# 7.2 కాదు.. 6.6 శాతమే!



## జీడీపీ వృద్ధి అంచనాలకు ఆర్బీఐ కోత
## దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు
## ద్రవ్యోల్బణం 4.8 శాతానికి పెరగొచ్చు
## తాజా ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్
## కీలక వడ్డీరేట్లు ఈసారీ యథాతథం
## సీఆర్ఆర్ అర శాతం తగ్గింపు

దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా ద్రవ్యసమీక్షలో ప్రస్ఫుటంగా కనిపించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఆర్బీఐ తగ్గించిన జీడీపీ వృద్ధిరేటు అంచనాలే ఇందుకు నిదర్శనం. ఈసారి 6.6 శాతానికే వృద్ధిరేటు పరిమితం కావచ్చని ఆర్బీఐ పేర్కొన్నది మరి. గతంలో 7.2 శాతంగా ఈ అంచనా ఉండటం గమనార్హం. ఇప్పటికే ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో దేశ జీడీపీ అధికారిక గణాంకాలు 7 త్రైమాసికాల కనిష్ఠాన్ని తాకుతూ 5.4 శాతంగానే నమోదైన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) కూడా ఒకింత ఆందోళన వెలిబుచ్చిన సంగతి విదితమే. కాగా, అకాల వర్షాలు ఆగిపోతే, కేంద్ర ప్రభుత్వం మౌలిక రంగాభివృద్ధికి పెట్టుబడులను పెడుతూపోతే వృద్ధిరేటు తిరిగి పుంజుకోవచ్చన్న ఆశాభావాన్ని శుక్రవారం ద్రవ్యసమీక్ష అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆయా రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని, ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత ఎగదోయవచ్చన్న ఆందోళననూ కనబర్చారు. ఇదిలావుంటే ఊహించినట్టుగానే తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలోనూ రెపో రేటు జోలికి ఆర్బీఐ వెళ్లలేదు. ఆరుగురు సభ్యుల ద్రవ్యవిధాన కమిటీలో నలుగురు కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచేందుకు మొగ్గుచూపారు.

### ధరలు తగ్గవ్

ధరలు ఇప్పట్లో తగ్గేలా లేవని ఆర్బీఐ తేల్చేసింది. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాను పావు శాతానికిపైగా పెంచేసింది. 4.8 శాతంగా ప్రకటించింది. మునుపు ఇది 4.5 శాతంగానే ఉండటం గమనార్హం. ఇక ఆహారోత్పత్తుల ధరలు అదుపులోకి రావడం లేదని, దీంతో ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలోనూ రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగేందుకే అవకాశాలున్నాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ చెప్తున్నారు. 5.7 శాతంగా నమోదు కావచ్చన్నారు. అయితే జనవరి-మార్చిలో 4.5 శాతానికి దిగిరావచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఏడాది అక్టోబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.2 శాతానికి చేరిన సంగతి విదితమే. గత ఏడాది సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయికి వెళ్లడం ఇదే తొలిసారి. కూరగాయలు, వంటనూనెలు, పప్పుధాన్యాల రేట్లకు రెక్కలు తొడగడమే ఇందుకు కారణం.

### మ్యూల్‌హంటర్.ఏఐ

ఆర్థిక మోసాలకు తావిస్తున్న మ్యూల్ అకౌంట్లకు అడ్డుకట్ట వేసేందుకు 'మ్యూల్‌హంటర్.ఏఐ'కి శ్రీకారం చుట్టామని, ఇందులో భాగస్వామ్యం కావాలని బ్యాంకులను ఆర్బీఐ కోరింది. డబ్బును ఎరగా చూపి అమాయకుల చేత బ్యాంకుల్లో నేరగాళ్లు తెరిపించే ఖాతాలనే మ్యూల్ అకౌంట్స్ అంటారు. అయితే క్రిమినల్స్ తమ అక్రమార్జనను ఈ ఖాతాల్లో భద్రపర్చుకొని తప్పించుకు తిరుగుతుండటాన్ని ఆర్బీఐ గుర్తించింది. ఈ ఖాతాలను కనిపెట్టి చెక్ పెట్టడంపై దృష్టి పెట్టిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్.. మ్యూల్‌హంటర్.ఏఐని అభివృద్ధిపర్చింది. రెండు భారీ ప్రభుత్వ రంగ బ్యాంకులతో కలిసి చేపట్టిన మ్యూల్‌హంటర్.ఏఐ పైలట్ ప్రాజెక్ట్‌లో ఉత్సాహవంతమైన ఫలితాలు వచ్చాయనీ దాస్ చెప్పారు. కాబట్టి బ్యాంకులన్నీ సహకరిస్తే ఈ అక్రమ కార్యకలాపాలకు ఇట్టే చెక్ పెట్టవచ్చన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సైతం మ్యూల్‌హంటర్.ఏఐని వినియోగించుకోవాలని బ్యాంకులకు సూచించింది.

### 4 శాతానికి సీఆర్ఆర్ తగ్గింపు

ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల నడుమ కీలక వడ్డీరేట్ల తగ్గింపుల జోలికి వెళ్లలేకపోతున్న ఆర్బీఐ.. ఆర్థిక మందగమనం సంకేతాల మధ్య ఈసారి ద్రవ్యసమీక్షలో నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని తగ్గించింది. తద్వారా మార్కెట్‌లో రుణ లభ్యతను పెంచింది. అర శాతం కోత పెడుతూ 4.5 శాతం నుంచి 4 శాతానికి సీఆర్ఆర్‌ను పరిమితం చేసింది. ఈ నిర్ణయం రెండు విడుతల్లో అమల్లోకి రానుండగా, డిసెంబర్ 14, 28 తేదీల్లో బ్యాంకులకు సీఆర్ఆర్ మిగులు నిధులు అందుబాటులోకి వస్తాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ స్పష్టం చేశారు. దీంతో బ్యాంకుల్లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నగదు నిల్వలు రానున్నాయి. 2022 మే 4న సీఆర్ఆర్‌ను 4 శాతం నుంచి 4.5 శాతానికి ఆర్బీఐ పెంచింది. మే 21 నుంచే ఆ నిర్ణయం అమల్లోకి వచ్చింది. అప్పట్నుంచి అది అలాగే ఉన్నది. కాగా, వాణిజ్య బ్యాంకులు తాము కస్టమర్ల నుంచి సేకరించిన డిపాజిట్లలో కొంతమేర బ్యాంక్ వాల్ట్‌ల్లో లేదా ఆర్బీఐ వద్ద పెట్టాల్సి ఉంటుంది. ఆ మొత్తాలకు సంబంధించిన నిష్పత్తే సీఆర్ఆర్. ఇప్పుడు బ్యాంకులు తమ డిపాజిట్లలో 4 శాతం పక్కకు పెట్టాల్సి ఉంటుంది. వీటిపైన బ్యాంకులకు ఎలాంటి ఆదాయం ఉండదు. ఖాతాదారుల ప్రయోజనార్థం ఆర్బీఐ సీఆర్ఆర్‌ను అమలుపరుస్తూ ఉంటుంది. కీలక వడ్డీరేట్లు యథాతథం. వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ 6.5 శాతం వద్దే రెపో రేటు. ప్రవాసుల విదేశీ కరెన్సీ డిపాజిట్లను ఆకర్షించేందుకు ఆర్బీఐ వాటిపై వడ్డీరేట్లను పెంచింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనమవుతున్న నేపథ్యంలో ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. వివిధ కాలపరిమితి డిపాజిట్లపై తక్షణమే పెరిగిన వడ్డీరేట్లు అమల్లోకి వచ్చాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రీ-సాంక్షన్డ్ రుణాలకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ ఆర్బీఐ అనుమతిచ్చింది. దీంతో రుణాల లభ్యత మరింత సులభతరమైనైట్టైంది. కాగా, త్వరలోనే ఈ నిర్ణయానికి సంబంధించిన మార్గదర్శకాలను రిజర్వ్ బ్యాంక్ విడుదల చేయనున్నది. డాలర్ ముందు రూపీ వెలవెలబోతున్న తరుణంలో విదేశీ వాణిజ్య లావాదేవీల్లో డాలర్ చలామణిని తగ్గించేలా ఏ చర్యల్నీ తీసుకోవడం లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయితే డాలర్ పెరుగుదల ప్రభావం వాణిజ్యంపై పడకుండా ఇతర మార్గాల్లో ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నది. కొన్ని దేశాలతో స్థానిక కరెన్సీల్లోనే పరస్పర వాణిజ్య లావాదేవీలకు ఆర్బీఐ కృషి చేస్తున్నది తెలిసిందే.

### తదుపరి ద్రవ్యసమీక్ష వచ్చే ఏడాది ఫిబ్రవరి 5-7 తేదీల్లో.

ధరల గుర్రానికి కళ్లెం వేయాలి: దాస్ వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచిన నేపథ్యంలో వృద్ధిరేటుకు ఊతమిచ్చేలా ఇకనైనా వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీంతో ద్రవ్యోల్బణం కట్టడే తమ లక్ష్యమని, ధరల గుర్రానికి కళ్లెం వేయడంపైనే ప్రధానంగా దష్టి పెడుతాంటూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. ఇక ఈ జూలై-సెప్టెంబర్‌లో దేశ జీడీపీ 5.4 శాతానికి పడిపోవడం, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 6 శాతాన్ని దాటేయడంతో వృద్ధిరేటును పెంచేందుకు, ద్రవ్యోల్బణాన్ని దించేందుకు అవసరమైన అన్ని సాధనాలనూ ఉపయోగిస్తున్నామని దాస్ చెప్పారు.

### మీకు నేను హెడ్‌లైన్ కాను

పదవీకాలం పొడిగింపుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు 'ఈ విషయంలో నేను మీకు ఏ హెడ్‌లైన్ ఇవ్వను' అంటూ దాస్ సమాధానాన్ని తోసిపుచ్చారు. ఈ నెల 10తో ఆర్బీఐ గవర్నర్‌గా దాస్ పదవీకాలం ముగియనున్నది. ఇప్పటికే దాస్ టెన్యూర్‌ను కేంద్ర ప్రభుత్వం మూడేండ్లు పెంచిన విషయం తెలిసిందే. 2021లో పదవీకాలం నెల రోజుల్లో ముగుస్తుందనగా పొడిగించారు. ఆర్బీఐ గవర్నర్‌గా ఊర్జిత్ పటేల్ రాజీనామాతో దాస్ వచ్చిన సంగతి విదితమే. ఇక ఆర్బీఐ చరిత్రలో అత్యధిక కాలం గవర్నర్‌గా పనిచేసినవారి జాబితాలో బెనగల్ రామారావు తర్వాత దాస్‌దే స్థానం. ఆర్బీఐ తదుపరి గవర్నర్ ఎవరన్నది ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో కూడిన కమిటీ నిర్ణయిస్తుంది.

### ఎవరేమన్నారు?

ఈసారి ద్రవ్యసమీక్షలో దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థకు కలిసొచ్చే నిర్ణయాలనే ఆర్బీఐ ప్రకటించింది. సీఆర్ఆర్ తగ్గింపు, విదేశీ కరెన్సీ డిపాజిట్లపై వడ్డీరేట్ల పెంపు, పూచీకత్తులేని వ్యవసాయ రుణాల పరిమితిని పెంచడం బాగుంది.

# మార్కెట్లోకి హోండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హోండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హోండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హోండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.

### హోండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హోండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హోండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఫ్యాబ్రిక్ అప్ హోల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హోల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రెయింట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.


### హోండా అమేజ్ వీఎక్స్ ఇలా

హోండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

### రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హోండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

# కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 అల్ట్రా మోటరోలా ఎడ్జ్ 50 నియో



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 అల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4-అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి. మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 అల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు. మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్వోసీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలు వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి.

# కన్నడపై కమల్ వ్యాఖ్యలు సబబేనా




సినీ నటుడు కమల్ హాసన్ ఇటీవల చెన్నైలో ఒక సినిమా వేడుకలో మాట్లాడుతూ కన్నడకు తమిళ భాష జన్మనిచ్చిందని చేసిన వ్యాఖ్య కన్నడనాట ఆగ్రహావేశాలు రేకెత్తించింది. ఈ వ్యాఖ్యలపై కర్ణాటకలోని పలు పోలీస్ స్టేషన్లలో కమల్‌పై కేసులు నమోదైనాయి. కన్నడ భాషకు 2,500 ఏళ్ల చరిత్ర ఉందనీ, తమిళభాష కన్నడానికి జన్మనివ్వటం ఏమిటని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మొదలు అంతా ఆగ్రహించారు. జూన్ 5న విడుదల కానున్న కమల్ హాసన్ తాజాచిత్రం 'థగ్ లైఫ్ 'ప్రదర్శనలకు కర్ణాటకలో ఆటంకం ఏర్పడింది. ఇందుకు స్పందనగా కమల్ మాట్లాడుతూ చరిత్రకారుల ద్వారా తాను తెలుసుకున్న చరిత్రనే ప్రేమతో చెప్పాను తప్ప తనకు వేరే ఉద్దేశమే లేదన్నారు. తన వ్యాఖ్యను ఉపసంహరించుకోవడంగానీ క్షమాపణలు చెప్పడం కానీ చేయబోనని, ఈ విషయాన్ని చరిత్రకారులు, భాషా శాస్త్రవేత్తలకు వదిలేద్దామనీ కమల్ అన్నారు.

కమల్ వ్యాఖ్య బాగోగులేమిటో చూద్దాం. దక్షిణాది భాషలైన తమిళ, కన్నడ, తెలుగు, మలయాళ, తుళు, తొద మొదలైన భాషలను ద్రావిడ భాషా కుటుంబంగా వ్యవహరిస్తారు. అతి ప్రాచీనమైన ఈ ద్రావిడ భాషలలో ఏది అత్యంత ప్రాచీన భాష అనే విషయం పరిశీలించే ముందు అసలు ద్రావిడులు అంటే ఎవరు? వారు ఎక్కడి నుంచి వచ్చారు? అనేది చూడాలి. ద్రావిడులు ఆర్యులకన్నా ముందు అప్పటి భారతదేశంలో నివసించినవారు. వారు నవీన శిలాయుగంలో నెగ్రిటో, ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతుల తరువాత భారతదేశానికి వచ్చి స్థిరపడిన మెడిటరేనియన్ జాతివారని చరిత్ర పరిశోధకుల నిర్ధారణ. ఈ జాతివారు మధ్యధరా సముద్ర ప్రాతం నుంచి వాయవ్య భారతదేశం మీదుగా నాటి భారతదేశంలో ప్రవేశించారని కొందరు పరిశోధకులు భావించారు. ఇందుకు ఆధారంగా వారు నేటి పాకిస్థాన్‌లో ఉన్న బలూచిస్థాన్‌లోని బ్రాహుయిస్థాన్ ప్రజలు బ్రాహుయి అనే ద్రావిడ భాషను మాట్లాడుతూ ఉండటాన్ని పేర్కొన్నారు. ద్రావిడ భాషలు మాట్లాడే మిగతా దక్షిణ భారతదేశం నుంచి 1500 కిలోమీటర్ల దూరాన ఉన్న ఈ ప్రజలు ద్రావిడ భాష అయినట్టి బ్రాహుయిని నేటికీ మాట్లాడుతూ ఉండటాన్ని బట్టి, సామాన్య శకపూర్వం (అంటే ) 3,000 సంవత్సరానికి పూర్వమే మధ్యధరా సముద్ర ప్రాంతంనుంచి వలస వస్తూ కొందరు ద్రావిడ జాతీయులు అక్కడ స్థిరపడి ఉంటారనే నిర్ధారణకు వచ్చారు. దక్షిణ ఆసియా భాషలపై విశేష పరిశోధనలు చేసిన ఎలీనా బషీర్, భద్రిరాజు కృష్ణమూర్తి వంటి వారి గ్రంథాలు ఈ అభిప్రాయాన్ని బలపరిచాయి. మధ్యధరా సముద్ర ప్రాంతం నుంచి ద్రావిడులు సముద్రమార్గాన దక్షిణ భారతదేశానికి వచ్చి స్థిరపడి, ఆ తరువాత క్రమంగా ఉత్తర భారతదేశానికి కూడా వ్యాపించి ఉంటారని ఇంకొందరి భావన. ఏది ఏమైనా ద్రావిడులంతా మౌలికంగా నవీన శిలాయుగంలో %దీజజు% 3,000 ప్రాంతంలో మధ్యధరా సముద్రం, పశ్చిమ ఆసియాలోని ఇరాన్ ప్రాంతం నుంచి వలస వచ్చిన వ్యవసాయ సంస్కృతి నిర్మాతలనే విషయాన్ని దాదాపుగా చరిత్రకారులందరూ అంగీకరిస్తున్నారు. పశ్చిమాసియా ప్రాంతపు తవ్వకాలలో ప్రత్యేకించి క్రీటు దీవిలో లభించిన క్రీటన్ జ్యూస్ విగ్రహాలు ద్రావిడులు పూజించే పిళ్ళార్ (వినాయక) విగ్రహాలకు మూలరూపాలని పరిశోధకులు తేల్చారు. నేటి టర్కీలో అంతర్భాగమైన అనటోలియాలోని లికియా లోని దిర్మిల్ ప్రాంతాన్ని అనాదిగా లికియన్లు త్రిమిలి అని పిలుస్తారనీ, దానినే బాబిలోనియన్లు తర్మిలా (%ఖుతీఎఱశ్రీఖ%) అనీ, గ్రీకులు తర్మిలే అనీ పిలుస్తారనీ 'త్రిమిలి' శబ్దమే తమిళ, ద్రవిడ శబ్దాలకు మూలమని భాషావేత్తల నిర్ధారణ.

ప్రతి భాష ఏదో ఒక చారిత్రక దశలో తప్పక ఏదో మరొక భాష నుంచి వేరై ఉంటుంది. ఏ భాషా వేరుగా పుట్టింది మాత్రం కాదనేది గమనార్హం. అసలు ద్రావిడ భాషలేవీ ఏర్పడక ముందుదైన ప్రాగ్ద్రావిడ భాష నుంచి ఈ ద్రావిడ భాషలన్నీ రూపొందాయని భాషావేత్తల అభిప్రాయం. అయితే ద్రావిడ భాషలన్నిట్లోకీ తమిళం అతి ప్రాచీనమైన భాష అనేదానికి ఎన్నో ఆధారాలున్నాయి. ఒక వాడుక భాషగా తమిళం సంస్కృతం కంటే కూడా ప్రాచీనమైనది. ఇక సాహిత్యాధారాల విషయం చూస్తే తమిళ సాహిత్యం %దీజజు% మూడవ శతాబ్ది నుంచి లభిస్తూ ఉండగా సంస్కృత సాహిత్యం %దీజజు% రెండవ శతాబ్ది నుంచి మాత్రమే లభిస్తున్నది. తమిళం నేటికీ ప్రజల వాడుక భాషగా కొనసాగుతూ ఉండగా, సంస్కృతం సామాన్య శక పూర్వం ఆరవ శతాబ్దిలోనే ప్రజల వాడుక నుంచి తప్పుకుని, కేవలం పండిత భాషగా మిగిలిపోయింది. సామాన్య శకం 850లకు చెందిన 'కవిరాజమార్గ' అనే గ్రంథం కన్నడ భాషలో ఇప్పటికి లభిస్తున్న అతి ప్రాచీన సాహిత్యం. రాష్ట్రకూట పాలకుడైన మొదటి అమోఘవర్షుడు ఈ గ్రంథాన్ని తాను ఒక్కడే కానీ వేరొకరితో కలిసి గానీ రాసివుంటాడని పరిశోధకుల అభిప్రాయం. కన్నడ కవిత్వం, ఛందస్సు, వ్యాకరణం గురించి రాయబడిన అతి ప్రాచీన గ్రంథం ఇదే. 'కావ్యాదర్శమ్' అనే సంస్కృత గ్రంథానికి ఇది అనుకరణ అని పరిశీలకులు భావిస్తారు. ప్రాచీన కర్ణాటక చరిత్ర, నాటి ప్రజల భాషా సంస్కృతులు తెలుసుకోవాలంటే 'కవిరాజమార్గ' చదవాలి. జైన కవులు రాసిన కవితలే కన్నడ భాషలోని తొట్టతొలి కవితలు. పదవ శతాబ్దానికి చెందిన కన్నడ ఆదికవి పంప కన్నడ కవులలో ఆద్యుడు. ఆ జైన కవులు రాసిన రచనలన్నీ యథాతథంగా నేటికీ నిలిచివున్న కారణంగా అవి కన్నడ భాష ప్రాచీనతకు స్పష్టమైన ఆధారాలుగా ఉన్నాయి.

అలా తమిళ సాహిత్యం, కన్నడనాట జైన కవుల రచనలు నేటికీ యథాతథంగా లభిస్తున్న కారణంగా ఆ భాషల ప్రాచీనతకు అవి తిరుగులేని ఆధారాలుగా నిలుస్తున్నాయి. మన తెలుగునాట కడప జిల్లాలో లభించిన సామాన్యశకం 575 నాటి రేనాటి చోడ పాలకుడు ధనంజయుడి పూర్తి తెలుగు శాసనమే అతి ప్రాచీనమైనది. గుంటూరు జిల్లా భట్టిప్రోలులోని బౌద్ధ క్షేత్రంలో లభించిన సామాన్యశక పూర్వం 400 నాటి శాసనంలో కొన్ని తెలుగు పదాలు ఉన్నాయి. అలాగే ఏలూరు సమీపంలోని గుంటుపల్లి దగ్గర ఉన్న కంఠంనేనివారి గూడెం, కృష్ణాజిల్లా నందిగామ సమీపంలోని గుమ్మడిదుర్రు, కృష్ణా జిల్లా దివిసీమలోని ఘంటసాల గ్రామంలోని బౌద్ధ క్షేత్రాలలో లభించిన శాసనాలలోనూ పలు తెలుగు పదాలున్నాయి. అయితే సంస్కృత మహాభారతాన్ని ఆంధ్రీకరించిన %జజు% 11వ శతాబ్దానికి చెందిన నన్నయభట్టు తెలుగులో ఆదికవిగా భావించబడ్డాడు. అంతకు పూర్వపు సాహిత్యమేదీ తెలుగులో లభించకపోవడమే ఇందుకు కారణం. ప్రాచీన ఆంధ్రదేశం బౌద్ధ మతానికి పట్టుగొమ్మ. బౌద్ధులు తమ ధర్మ ప్రచారాన్ని స్థానిక భాషలలోనే చేసేవారు. ఆ కారణంగా బౌద్ధ ధర్మానికి సంబంధించిన ఎన్నో తెలుగు గ్రంథాలు ఒకప్పుడు ఉండే ఉంటాయి. అయితే ఆంధ్ర దేశంలో బౌద్ధం బలహీనపడిన దశలో మహాయాన తాంత్రిక శాఖ అయినట్టి వజ్రయానం పలు దురాచారాలకు లోనై ప్రజాభిమానం కోల్పోయింది. ఆ దశలో హైందవ పునరుజ్జీవనోద్యమంలో భాగంగా బౌద్ధ స్తూపాలు, చైత్యాలు విధ్వంసం చేయబడటమే కాదు, బౌద్ధ సాహిత్యం తగులబెట్టబడి ఉంటుందని చరిత్రకారుల అంచనా. అలా తెలుగు భాష ప్రాచీనతకు సాహిత్యాధారాలు లేకుండా పోయాయి. ఏమైనా తెలుగు భాష తమిళం కంటే ప్రాచీనమైనదని ఎవ్వరూ అనటం లేదు. కమల్ హాసన్ కన్నడ భాషను నిందించలేదు. కించపరచలేదు. కమల్ అభిప్రాయం నచ్చనివారు దానిని తగు ఆధారాలతో తిప్పికొట్టవచ్చు. అంతేకాని, రాజకీయ ప్రయోజనాలు ఆశించి, రెండు రాష్ట్రాలలో భావోద్వేగాలు రెచ్చగొట్టేవారి దుశ్చర్యలు కూడనివి.


మరో ముఖ్యమైన విషయం. త్రిమిలి శబ్దం నుంచే తమిళ, ద్రమిల, ద్రవిడ శబ్దాలు రూపొందాయని పరిశోధనలు రుజువుపరచాయి. మధ్యధరా సముద్రంలోని క్రీటు దీవి, త్రిమిలి ప్రాంతం నుంచి వలసవచ్చి భారతదేశంలో స్థిరపడిన మెడిటరేనియన్లను అందుకే ద్రావిడులు అన్నారు. ద్రావిడ శబ్దం తమిళ శబ్దానికి పర్యాయపదంగా స్థిరపడింది. తమిళుల అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీల పేరులో ద్రావిడ శబ్దం అందుకే ఉంది. ద్రావిడ భాషా కుటుంబంగా ఉన్న తమిళ, కన్నడ, తెలుగు, మలయాళ, తుళు, తొద వంటి భాషలలో తమిళ భాష అత్యంత ప్రాచీనమైనదని ఇప్పటికి లభించిన సాహిత్య, శాసనాధారాలవల్ల రుజువైంది. తమిళ భాష నుంచే మిగిలిన ద్రావిడ భాషలు ఉద్భవించాయా? లేదా? అవి మొదటి నుంచీ వేరే భాషలుగానే ఉంటూ వచ్చాయా? అనే విషయం తగు శాస్త్రీయ ఆధారాలతో చేయాల్సిన విద్యావిషయకమైన చర్చ. అంతేగానీ, భాషా జాతుల మధ్య ద్వేషాలకు దారితీసేందుకు ఎవరు ప్రయత్నించినా వారు దేశ సమగ్రతకూ, సామరస్యానికీ హాని కలిగించినట్లే, అది రాజ్యాంగ విరుద్ధమైన చర్యే.

# ఈ ఏడాది నినాదం ప్లాస్టిక్‌ను అంతం చేద్దాం



ప్లాస్టిక్‌తో కాలుష్యం అంతకంతకూ పెరిగిపోతోంది. నేల, చెరువులు, నదులు, సముద్రాలన్నింటినీ ఇది కమ్మేస్తోంది. కాలువలు, నదుల ద్వారానే ఏటా 1.1 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాల్లోకి చేరుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2040 కల్లా 2.9 కోట్ల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సముద్రంలోకి చేరే ప్రమాదముంది. కోయంబత్తూరు దగ్గర్లోని భారతీయార్ యూనివర్సిటీకి సమీపంలో 'మరుదామలై' అటవీప్రాంతం ఉంది. ఆ అటవీప్రాంతంలో ఇటీవల ఓ ఏనుగు మృతి చెందింది. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆ ఏనుగు కడుపులో 15 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలున్నట్లు గుర్తించారు! సందర్శకుల ద్వారా అటవీప్రాంతంలోకి కూడా ప్లాస్టిక్ భూతం ఇంతగా చేరిపోయిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఏనుగులే కాదు నిత్యం ఎన్నో జీవరాసులు ఈ ప్లాస్టిక్ భూతానికి బలవుతూనే ఉన్నాయి. భవిష్యత్తులో వాటిల్లబోయే ప్రమాదాలకు ఈ ఘటనలను ముందస్తు హెచ్చరికగా భావించాలి. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతోంది. కొన్నేళ్ల క్రితం ప్లాస్టిక్ ఉత్పత్తి ఏడాదికి 20లక్షల టన్నులు ఉండగా 2019లో ఇది 45 కోట్ల టన్నులకు పెరిగింది. దీనికి అడ్డుకట్ట వేయకపోతే 2060 నాటికి మూడింతలు పెరిగే ప్రమాదముంది. ఈ కాలుష్య కట్టడికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచించాలి. ఆ వ్యర్థాలను పునర్వినియోగించే దిశగా అడుగులు వేయాలి. ప్రస్తుతం పది శాతం కంటే తక్కువగానే ప్లాస్టిక్ పునర్వినియోగం జరుగుతోంది. దీన్ని భారీగా పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఇప్పటికే భూమ్మీద 600 కోట్ల టన్నుల మేర ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుపడ్డాయని లాన్సెట్ పత్రిక ఓ అధ్యయనంలో వెల్లడించింది. ఆ ప్లాస్టిక్ వ్యర్థాలు చాలా వరకు జల వనరుల్లో చేరుతుండడం అతి పెద్ద సమస్యగా మారింది. అక్కడ అవి సూక్ష్మ రేణువులుగా విచ్ఛిన్నమవుతున్నాయి. వాటిలోని రసాయనాలు పర్యావరణానికి, సకల జీవులకూ హాని కలిగిస్తున్నాయి. ప్రధానంగా మానవ శరీరంలోని హార్మోన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడంతో పాటు క్యాన్సర్, మధుమేహం, సంతానలేమి వంటి ఇతర సమస్యలకు దారి తీస్తున్నాయంటున్నారు వైద్య నిపుణులు. ప్రపంచంలో ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో 5.2 కోట్ల టన్నులకు పైగా బహిరంగ ప్రదేశాలలో కాల్చివేస్తున్నారు. ఆ సమయంలో విడుదలయ్యే విష వాయువులు గాలిలో కలుస్తున్నాయి. ఇవి జీవుల్లో అనేక రుగ్మతలకు కారణమవుతున్నాయి. ఓ సర్వే ప్రకారం గాలి ద్వారా మనం నిత్యం 11.3 ప్లాస్టిక్ సూక్ష్మ రేణువులని పీలుస్తున్నాం. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా కొన్ని దేశాల్లోని కార్పొరేట్ సంస్థలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. 'ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండకూడదు అనుకుంటే.. దాని జోలికి వెళ్లకపోవడమే ఉత్తమం' అనే నినాదంతో అడుగులు వేస్తున్నాయి. యూకేలో ఇప్పటికే పలు సూపర్ మార్కెట్లు కూల్‌డ్రింక్ టిన్స్, గ్రీటింగ్ కార్డ్స్, బెడ్‌షీట్స్ వంటి వాటిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేయడం మానేశాయి. ఉత్తర అమెరికాలోని వాల్‌మార్ట్ షాపింగ్‌మాల్లో కూడా ప్లాస్టిక్ వాడకం తగ్గించారు. స్వీడన్‌కు చెందిన ఐసీఏ రిటైల్ సంస్థ పండ్లు, కూరగాయలపై బ్రాండ్ల పేర్లను లేజర్‌తో ముద్రించే ప్రయత్నం చేస్తోంది. యూనీలివర్, జాన్సన్ వంటి సంస్థలు టూత్‌పేస్ట్, డిటర్జెంట్లను మందుబిళ్ళల రూపంలో తయారుచేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. అమెరికాలో పాల పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో కాకుండా సీసాలు, జగ్గుల్లో విక్రయించే విధానం ఇప్పటికే మొదలైంది. ఇది అన్ని దేశాలూ ఆచరించదగిన శుభపరిణామం. అందుకే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేము సైతం అంటూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టాలి. ఇటీవలి కాలంలో అందుబాటులోకి వస్తున్న బయో ప్లాస్టిక్ వస్తువులతోపాటు సంప్రదాయ గుడ్డ సంచులు, జనపనార బ్యాగులు, విస్తళ్లు, పేపర్ గ్లాసులు తదితర ప్రత్యామ్నాయాలు వాడాలి. చాలా వరకు పట్టణ ప్రాంతాల్లో ఇంటిలో చెత్తను- తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందిస్తున్నారు. గ్రామస్థాయిలో కూడా మార్పు రావాలి. ఇళ్లలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలి. తప్పని పరిస్థితుల్లో వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమపద్ధతిలో వేరు చేసి రీసైక్లింగ్‌కు ప్రోత్సహించాలి. పిల్లలకు ప్లాస్టిక్ డబ్బాల్లో భోజనం పంపకుండా స్టీల్ బాక్సుల్లో పెట్టడం అలవర్చుకుంటే అటు పిల్లలకీ ఆరోగ్యం, ఇటు పర్యావరణ హితం కూడా. ఇలాంటి సామాజిక అంశాల పట్ల పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవగాహన కల్పించాలి. యువత కూడా రీసైక్లింగ్ రంగంలోకి అడుగుపెట్టాలి. ప్రభుత్వాలు ఆ దిశగా అంకుర పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కులగణన ఎలా జరగాలి




కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయాన్ని అందించడంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించనుంది. 2011లో జనగణనలో కులగణన చేస్తామని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించి, మరుసటి రోజే మళ్లీ అలా చేయబోమని, ప్రత్యేకించి సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామనీ చెప్పి, ఆ సోషల్ ఎకానమిక్ క్యాస్ట్ సెన్సెస్ రిపోర్టు కూడా బయటపెట్టలేదు. తర్వాత ఆ సెన్సెస్‌లో తప్పులున్నాయని చేతులు దులుపుకుని, రిపోర్ట్‌ను బుట్టదాఖలు చేసింది. అలా ఐదువేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది. ఈసారైనా కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనను చిత్తశుద్ధితో చేయాలి. వీరికి ఆ వృత్తి నైపుణ్యం లేక ఆ సెన్సెస్ తప్పుల తడకగా మారింది. 2) కులగణన జనగణనలో అంతర్భాగం కావాలి. దీని కొరకు సెపరేట్ ఫారం ఉండకూడదు. ఉంటే కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. 3) ఈ సెన్సెస్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల లెక్కలు మాత్రమే గాక, అన్ని కులాల లెక్కలు తీయాలి. అదే విధంగా ముస్లింలలో, క్రిస్టియన్స్‌లో ఉన్న కులాల లెక్కలు కూడా గణించాలి. 4) ప్రతి కులానికి ఒక కోడ్ నంబర్ ఇవ్వాలి. లేదంటే అనేక కులాలు పుట్టుకు వచ్చి డాటా స్వచ్ఛత దెబ్బ తింటుంది. ఉదాహరణకు ఒకే కులాన్ని ఒకే రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలుస్తారు. ఉదాహరణకు చాకలి వారిని కొన్ని ప్రాంతాల్లో రజక అంటారు, కొన్ని ప్రాంతాల్లో ధోబి అంటారు. ముస్లిం, క్రిస్టియన్ మతాలలోని కులాల క్రోడీకరణ జరగాలి. 5) ప్రస్తుతమున్న సెన్సెస్ ఫారంలో కాలం నెంబర్ 8లో కులాల వివరాలు తెలియపరచవలసి ఉంటుంది. కాలం నెంబర్ 8లో ఎస్సీ అయితే ఎస్సీ అని టిక్ చేసి కింద 8%లో ఏ కులమో తెలియచేయాలి. అదేవిధంగా ఎస్టీ అయితే ఎస్టీ అని టిక్ చేసి క్రింద 8%లో తెగ వివరాలు చెప్పాలి. ఇక్కడ బీసీ లేదా ఓబీసీ అనే కాలమ్ సృష్టించాలి.రాజ్యాంగ రీత్యా ఆర్టికల్ 3421 ప్రకారం కేంద్రం తన స్వంత ఓబీసీ లిస్ట్‌ను కలిగి ఉండవచ్చును. అదేవిధంగా రాష్ట్రాలు ఆర్టికల్ 3423 ప్రకారం తమ స్వంత లిస్ట్ కలిగి వుండవచ్చు. అందువలన ఈ రెండు కాలమ్స్ ఉండటం శ్రేయస్కరం. అయితే మొదట ఈ లిస్టులు పత్రికలలో ప్రకటించాలి. అలాగే ఓసీ కాలమ్ కూడా సృష్టించాలి. అక్కడ కూడా కింద కులాల లిస్ట్ కోడ్ నంబర్లతో ఉండాలి. ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతాలకు కూడా కాలమ్స్ సృష్టించాలి. వారి కులాలను కూడా క్రోడీకరించి కోడ్ నంబర్స్ ఇవ్వాలి. 6) ప్రస్తుత సెన్సెస్ ఫార్మేట్‌లో 29 కాలమ్స్ మాత్రమే ఉన్నాయి. ఇందులో ఆర్థికపరమైన డాటా పెద్దగా సేకరించడం లేదు. కేవలం కుల డాటా సేకరించి భూమి, ఆర్థిక వివరాల డాటా సేకరించకపోతే బీసీల సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం తేటతెల్లం కాదు. కాబట్టి సెన్సెస్ కాలమ్స్ కొన్ని పెంచాలి. అదేవిధంగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ ఐడి కార్డ్స్ సమాచారాన్ని కూడా సేకరించాలి. 7) ఈ సెన్సెస్‌ను జాతీయ జనాభా రిజిస్టర్‌కు లింక్ చేయకుండా ఉంటే మంచిది. లేనట్టయితే అనవసర రాజకీయాలకు దారితీసి డాటా సమగ్రత దెబ్బతినే అవకాశం ఉంది. 8) సెన్సెస్‌లో డాటా సేకరణ డిజిటల్‌గాను, మాన్యువల్‌గాను కూడా జరగాలి. కొండ ప్రాంతాలలో సెల్ ఫోన్ సిగ్నల్స్ తక్కువ కాబట్టి మాన్యువల్ సెన్సెస్ ఉపయుక్తం. 9) సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచాలి. అది వ్యక్తి ప్రైవసీకి భంగం కలగకుండా భద్రపరచాలి. 10) సెన్సెస్ ఆఫ్ ఇండియా ఆక్ట్ 1948 ద్వారా సెన్సెస్ జరుగుతుంది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జనగణన జరుగుతుంది కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాలి. అదేవిధంగా ఒక స్వతంత్ర సెన్సెస్ కమిషన్ వేసి ప్రజాభిప్రాయం ద్వారా ఫార్మేట్స్‌ను రూపొందించి చట్టంలో కావాల్సిన మార్పులు చేర్పులు చేసి ఈ కులగణనను చేయాలి. 11) భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే అన్ని సర్వేలలో కూడా ఓబీసీ కాలమ్స్ చేర్చి వివరాలు సేకరించాలి. 12) కేంద్ర ప్రభుత్వం కులగణన షెడ్యూల్‌కు ఎంతోముందునుంచే తగు ప్రచారాన్ని కల్పించాలి, ప్రజలను సమాయత్త పరచాలి. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవికత. కులం ఎక్కడ ఉందో అక్కడ వివక్ష కూడా ఉంటుంది. అందుకే ఈ కులగణన ఒక రోగ నిర్ధారణ పరికరం. రోగం సరిగా తేలితే అప్పుడు చికిత్స సులభం. కాబట్టి ఈ ప్రక్రియ మొత్తం పారదర్శక విధానాలతో జరగాలి. భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా, మానవ అభివృద్ధి సూచీలో 130వ ర్యాంకులోనే మిగిలిపోయింది. ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక, అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో, ముఖ్యంగా విద్యా ఆరోగ్యాలలో మన స్థానాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

# కనీస మద్దతు ధరలో రైతులకు ద్రోహం




రాబోయే ఖరీఫ్ సీజన్ కోసం ఇటీవల కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర -ను గమనిస్తే రైతాంగాన్ని మోసం చేసినట్లుగా అర్థం చేసుకోవాలి. 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం రూ. 2.07 లక్షల కోట్ల ఎంఎస్పీ ప్యాకేజీని ఆమోదించడం ద్వారా రైతులకు ఎంతో ఉపశమనం కలిగించామని బీజేపీ ప్రభుత్వం భారీగా ప్రచారం చేసింది. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుపై కొత్త ఎంఎస్పీ కనీసం 50 శాతం లాభాన్ని నిర్ధారిస్తుందనే వాదనను కార్పొరేట్ మీడియా వెంటనే ప్రచారం చేయడం మొదలుపెట్టింది. ఎం.ఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని 'జాతీయ రైతుల కమిషన్ 2006' నివేదికలో రైతులకు వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించడానికి సమగ్ర సాగు వ్యయం (సి2) కంటే కనీసం 50 శాతం ఎక్కువ గిట్టుబాటు ధర ఇవ్వాలని స్పష్టంగా పేర్కొంది. అయితే రెండు దశాబ్దాల తర్వాత కూడా ఈ సిఫారసులు అమలు కావడం లేదు. రైతులు పొందే ధరకు, ఎంఎస్పీకి మధ్య భారీగా వ్యత్యాసం ఉంది. సాగు ఖర్చు సర్వే ప్రకారం వరి రైతులు అందుకున్న సగటు ధర 2021%-%22లో ఎంఎస్పీ ఎ2ంఎఫ్ఎల్ (ప్రాథమిక ఖర్చు, కుటుంబ శ్రమ) కంటే 36శాతం తక్కువగా ఉంది. అదే ఏడాది తెలంగాణలో కంది పంటకు ఎంఎస్పీ 11 శాతం తక్కువగా ఉంది. వ్యవసాయ మంత్రిత్వశాఖ విడుదల చేసిన ఎంఎస్పీపై దాదాపు అన్ని పంటలకు, ముఖ్యంగా వరికి నిజమైన ఎంఎస్పీ వృద్ధిలో మందగమనాన్ని చూపిస్తోంది. ఖరీఫ్ పంటల్లో వరిపై ప్రస్తుతం ఎంఎస్పీ క్వింటాలుకు కేవలం రూ. 69 పెరిగింది. సీఏసీపీ అంచనా వేసిన జాతీయ సగటు ధర ప్రకారం వరికి సి2ం50శాతం ధర క్వింటాలుకు రూ.3,135, కానీ ప్రకటించిన ఎంఎస్పీ కేవలం రూ. 2,369. అంటే క్వింటాలుకు రూ. 766 నష్టం. తెలంగాణ సహా చాలా రాష్ట్రాల్లో ఎంఎస్పీ ఇలాగే ఉంది. రాగులకు రూ. 596, పత్తికి రూ. 589, నువ్వులకు రూ. 579, నైజర్ సీడ్ ఎంఎస్పీని క్వింటాల్‌కు రూ. 820 పెంచినట్లు ప్రభుత్వం ప్రచారం చేసింది. కానీ ఈ పెరిగిన ధరలు కూడా సి2ం50 శాతం స్థాయి కంటే చాలా తక్కువగా ఉన్నాయి. దీని ద్వారా రైతులకు ఒరిగే ప్రయోజనం కంటే నష్టాలే ఎక్కువ. జొన్న పంటకు ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్పీతో పోలిస్తే రైతుకు రూ.1,110 నష్టం. సజ్జలు, మొక్కజొన్నల ఎమ్మెస్పీ కూడా అలాగే ఉంది. సీఏసీపీ అంచనా వేసిన ఖర్చు కంటే వాస్తవ ఉత్పత్తి వ్యయం చాలా ఎక్కువ. నిత్యం పెరుగుతున్న ఇన్‌పుట్ వ్యయం రైతుల ఖర్చులను ఇంకా పెంచుతోంది. కానీ వారు తమ ఉత్పత్తులకు న్యాయమైన ధరను పొందడం లేదు. దేశంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యలకు ఇదే కారణం. రైతులను తప్పుదోవ పట్టించకుండా పంటలకు న్యాయమైన ధర కల్పించేందుకు బీజేపీ చిత్తశుద్ధితో సంకల్పించాలి.

# ఒక ప్రజాస్వామ్యవాది ఆకాంక్ష






భారత్‌లో ప్రజాస్వామిక ప్రక్రియ కొత్త చైతన్యంతో ద్విగుణీకృతమవడం ఎలా? 2009 సార్వత్రక ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఢిల్లీ మ్యాగజైన్ నొకదానికి రాసిన వ్యాసంలో నేను నాలుగు ప్రతిపాదనలు చేశాను. అవి: 'గాంధీ నెహ్రూ కుటుంబానికి గుడ్డిగా విధేయం కాని పార్టీగా కాంగ్రెస్ ప్రభవించాలిబీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు, దాని హిందూరాష్ట్ర స్థాపన లక్ష్యానికి భారతీయ జనతా పార్టీ తనకుతానుగా దూరమవ్వాలిబీ సమైక్య, సంస్కరణల ఆధారిత వామపక్షం ఆవిర్భవించాలి (హింసాత్మక పద్ధతులను పూర్తిగా త్యజించడంతో పాటు ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ తప్పనిసరి అనే విశ్వాసాన్ని అది వదులుకోవాలి)బీ విస్తరిస్తున్న మధ్యతరగతి వర్గ ఆకాంక్షల ప్రాతిపదికన పూర్తిగా ఒక కొత్త రాజకీయ పక్షం ఉనికిలోకి రావాలి (ఇది, సకల కుల, మతాలకు సమ ప్రాధాన్యమిస్తూ, నిర్దిష్ట సామాజిక వర్గాల ప్రయోజనాలకు మాత్రమే అనుకూలంగా ఉండే విధానాలను ప్రోత్సహించకూడదు). పదిహేను సంవత్సరాల నాటి నా ఆకాంక్షల జాబితా అది. మూడు సార్వత్రక ఎన్నికల అనంతరం, అవి మన అనుభవంలోకి ఏ మేరకు వచ్చాయో నిశితంగా చూద్దాం. గాంధీ%-%నెహ్రూ కుటుంబానికి చెందని వ్యక్తి ఒకరు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడు అయ్యారు. అయినా ఆ పార్టీ ఇప్పటికీ ఆ కుటుంబ నియంత్రణలోనే ఉన్నది. మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన వెన్వెంటనే రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రను సందర్శించారు భారత్ తదుపరి ప్రధానమంత్రి రాహుల్ గాంధీయే అని ఖర్గే ప్రకటించారు. ఈ విషయమై పార్టీ శ్రేణుల్లో కొంత మందికి భిన్నాభిప్రాయాలు లేకపోలేదు. ప్రధానమంత్రి పదవికి ప్రత్యామ్నాయ అభ్యర్థిగా రాహుల్ సోదరి ప్రియాంక గాంధీని వారు సూచిస్తున్నారు. బీజేపీ విషయానికి వస్తే ఆరెస్సెస్‌కు దూరం జరగలేదు. హిందూత్వ భావజాలాన్ని త్యజించలేదు పైగా మరింతగా సంఘ్ ప్రభావంలోకి వెళ్లింది. లోక్‌సభలో బీజేపీకి చెందిన 300మందికి పైగా ఎంపీలలో ఒక్క ముస్లిం కూడా లేకపోవడం గమనార్హం. మైనారిటీల పట్ల, ముఖ్యంగా ముస్లింల పట్ల బీజేపీ విధానమేమిటో అది స్పష్టం చేసింది. హిందువుల వలే ముస్లింలను సమాన భారత పౌరులుగా బీజేపీ పరిగణించడం లేదన్నది స్పష్టం. పాఠ్య గ్రంథాలలో ముస్లింలకు సంబంధించిన కొన్ని పాఠాలను తీసివేయడం, జాతీయ విద్యా విధానం మొదలైనవన్నీ అధికారంలో ఉన్న పార్టీ మెజారిటీ వాద దృక్పథాన్ని స్పష్టం చేస్తున్నాయి. భారతీయ వామపక్షాలు, ఈ వ్యాసకర్త ఆశించిన విధంగా తమనుతాము సంస్కరించుకోలేదు. నక్సలైట్లు తమ అజ్ఞాతవాసాన్ని వీడి ప్రధాన స్రవంతిలోకి ప్రవేశించి, బహుళ పార్టీ వ్యవస్థలో భాగమవడానికి బదులు విచక్షణారహితంగా హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. పార్లమెంటరీ వామపక్షాలు ఇప్పుడు కేవలం ఒకే ఒక్క రాష్ట్రం అధికారంలో ఉన్నాయి. అక్కడ కూడా అవి పాలన పట్ల తమ దృక్పథాన్ని చెప్పుకోదగిన రీతిలో మార్చుకోనేలేదు. పదిహేనేళ్ల క్రితం నా ఆకాంక్షల జాబితాలో చివరిది కొత్త రాజకీయ పార్టీ సృష్టి. 2012లో భారత రాజకీయ రంగంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రవేశించడంతో ఆ నా కోరిక సైద్ధాంతికంగా నెరవేరింది. ఢిల్లీ ప్రజలకు ఉచిత విద్యా వైద్య సదుపాయాలు కల్పించడంలో ఆ పార్టీ ప్రభుత్వం ఒక ప్రశస్త రికార్డును నెలకొల్పినా పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కేంద్రంగా వ్యక్తి పూజను ప్రోత్సహిస్తున్నది. వివిధ వివక్షాపూరిత చట్టాలకు బాధితులు అయిన మైనారిటీల పక్షాన నిలబడేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ తిరస్కరిస్తోంది. భారతీయ పార్టీల వ్యవస్థను నాలుగు రీతుల్లో పునర్నిర్మించేందుకు పదిహేనేళ్ళ క్రితం నేను ఆ ప్రణాళికను ప్రతిపాదించాను. దరిమిలా మూడు సార్వత్రక ఎన్నికలు జరిగాయి 2009 నాటి నా ప్రణాళిక పూర్తిగా నెరవేరలేదు. కాలం కొన్ని పాఠాలు నేర్పింది. గాంధీ%-%నెహ్రూల నాయకత్వాన్ని వదిలివేయాలని కాంగ్రెస్‌ను కోరాలని నేను ఇప్పుడు అనుకోవడం లేదు. అలాగే బీజేపీ తనను తాను ఆరెస్సెస్ నుంచి వేరుపరచుకోవాలని, భారతీయ వామపక్షాలు మావో, లెనిన్ పంథాలను విడనాడాలని, దేశీయ గ్రీన్ పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీ రూపొందాలని నేను కోరదలుచుకోలేదు. అవి అలా పరిణమించగలవనే ఆశాభావమూ నాకు లేదు. సరే, ఏడాదిలోగా తదుపరి సార్వత్రక ఎన్నికలు జరగనున్నాయి. దేశ రాజకీయాలలో నిర్ణయాత్మక ప్రభావాన్ని చూపే ఆ సంఘటనను దృష్టిలో ఉంచుకుని ఒక కొత్త కోరికల జాబితాను ప్రతిపాదిస్తున్నాను. ఇది, గత జాబితా కంటే తక్కువ అంచనాలతో రూపొందించినది. కొత్త లోక్‌సభలో ఏ ఒక్క పార్టీ మెజారిటీ సీట్లు గెలుచుకోకూడదని నేను ఆశిస్తున్నాను. ఆ మాటకొస్తే ఏకైక పెద్ద పార్టీగా ఆవిర్భవించిన పార్టీ కూడా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అర్హమైన మెజారిటీ కంటే తక్కువ సీట్లు మాత్రమే సాధించుకోవాలని నేను భావిస్తున్నాను. మన ప్రధానమంత్రి స్వాభావికంగా నిరంకుశుడు. ఆయన వ్యక్తిత్వంలోని ఈ అనారోగ్యకర లక్షణం, గత రెండు సార్వత్రక ఎన్నికలలో బీజేపీ వరుసగా సాధించిన ఘన విజయాలతో, మరింతగా బలపడింది. మోదీకి ముందు ఇందిరాగాంధీ కూడా నిరంకుశంగా పరిపాలించారు. 1971 సార్వత్రక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మహా విజయంతో ఆమె నిర్భయంగా నియంతృత్వ బాటలో ముందుకు సాగారు. మోదీ, ఇందిర మధ్య కాలంలో రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ 1984 సార్వత్రిక ఎన్నికలలో చరిత్రాత్మక విజయాన్ని పొందింది. ఓటర్లు తమ వివేకంతో, లేదా అది కొరవడడం వల్లో, రాజీవ్ కాంగ్రెస్‌కు 400కి పైగా సీట్లు కట్టబెట్టారు. ఆ తీర్పు, రాజకీయాలలోనూ దేశ పాలనా వ్యవస్థలోనూ దురదృష్టకర పర్యవసానాలకు కారణమయింది. భౌగోళికంగా భారత్ ఒక సువిశాల దేశం. సమస్త జీవన రంగాలలో అపార వైవిధ్యమున్న జాతి. మరి ఈ పురా నవ దేశాన్ని విస్తృత సహకారం, సంప్రదింపులతో కాకుండా ఇతరేతర పద్ధతులలో పాలించడం ప్రజల శ్రేయస్సుకు, జాతి అభ్యున్నతికి కచ్చితంగా దోహదం చేయదు. అయితే పార్లమెంటులో అత్యధిక సంఖ్యాబలం కలిగివుండడం పాలక పక్షంలో దురహంకారాన్ని ప్రోత్సహిస్తుంది. అత్యధిక ఎంపీలను నియంత్రించగలిగే ప్రధాన మంత్రి తన కేబినెట్ సహచరులపై మొరటుగా పెత్తనం చెలాయించగలుగుతాడుబీ ప్రతిపక్షాలను గౌరవించడుబీ మీడియాను నయానో భయానో లొంగదీసుకుంటాడు రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని బలహీనపరుస్తాడుబీ రాష్ట్రాల హక్కులు, ప్రయోజనాలను ఉపేక్షిస్తాడుమరీ ముఖ్యంగా ప్రతిపక్షాల పాలనలో ఉన్న రాష్ట్రాలను అనాదరిస్తాడు. మొత్తం మీద ఇందిర, రాజీవ్, మోదీల కంటే పీవీ, వాజపేయి, మన్మోహన్ సింగ్‌లే మెరుగైన ప్రధానమంత్రులుగా భావి చరిత్రకారులు భావించే అవకాశమున్నది. అయితే రెండో త్రయం కంటే మొదటి ముగ్గురు వివేకశీలురు, మరింత సమర్థులు అని తప్పనిసరిగా భావించనవసరం లేదు. పీవీ, వాజపేయి, మన్మోహన్‌లు అధికారానికి వచ్చిన పరిస్థితులే, బహుశా, వారు తమ కేబినెట్ సహచరులకు ఎక్కువ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇచ్చేందుకుబీ అలాగే వివిధ సామాజిక వర్గాలు, ప్రాంతాలు, ప్రజా ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంకీర్ణ భాగస్వామ్య పక్షాల మాటను మన్నించేందుకుబీ ప్రతిపక్షాలతో తరచు సంప్రదింపులు జరిపేందుకుబీ మీడియా స్వేచ్ఛకు ఆటంకాలు కలిగించకుండా ఉండేందుకుబీ న్యాయవ్యవస్థను ఒత్తిళ్లకు గురిచేయకుండా ఉండేందుకు, ప్రభుత్వ సంస్థలు, వ్యవస్థల వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా ఉండేందుకుబీ రాష్ట్రాల హక్కులను గౌరవించేందుకు పురిగొలిపి ఉంటాయి. పీవీ, వాజపేయి, మన్మోహన్‌ల హయాంలో ఆర్థిక వ్యవస్థ గణనీయమైన పురోగతి సాధించింది, సమాఖ్య పాలనా విధానం వర్ధిల్లింది. మైనారిటీల హక్కులకు రక్షణ భించింది. స్వతంత్ర సంస్థలు విశేషంగా లబ్ధి పొందాయి. ఒక ఆధిపత్య పార్టీ లేకపోవడం, ప్రధానమంత్రులు గర్వాతిశయాలతో వ్యవహరించేవారు కాకపోవడం ఆ అభ్యున్నతికి కారణాలు అని మరి చెప్పనవసరం లేదు. రాష్ట్రాలు మునుపెన్నడూ లేని రీతిలో కేంద్రం ముందు దైన్యంగా మోకరిల్లవలసివస్తుంది అటువంటి పరిణామాలు అంతిమంగా ఆర్థిక వ్యవస్థ పురోగతినీ దెబ్బ తీస్తాయి. ఈ భయాలతో, వచ్చే ఏడాది సార్వత్రక ఎన్నికల ఫలితాలు ఎలా ఉండాలని అభిలషిస్తున్నానో చెప్పుతాను. 18వ లోక్‌సభలో ఏ ఒక్క పార్టీ 250కి మించి సీట్లు గెలుచుకోకూడదు.

## పవన్, విజయ్, నితిన్..

# జులై 4న వచ్చేదెవరు?



టాలీవుడ్ లో ఇప్పటికే తెరకెక్కుతున్న వివిధ సినిమాల మేకర్స్.. ఇంకా తమ చిత్రాల రిలీజ్ డేట్స్ విషయంలో ఫుల్ కన్ఫ్యూజన్ లో ఉన్నారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు.

టాలీవుడ్ లో ఇప్పటికే తెరకెక్కుతున్న వివిధ సినిమాల మేకర్స్.. ఇంకా తమ చిత్రాల రిలీజ్ డేట్స్ విషయంలో ఫుల్ కన్ఫ్యూజన్ లో ఉన్నారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. అందుకు రకరకాల కారణాలు ఉన్నా.. ఆడియన్స్ మాత్రం విడుదల తేదీ కోసం ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు సినిమా చూస్తామా.. అంటూ వెయిట్ చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో అంటే జూన్ 12న రిలీజ్ కావాల్సి ఉన్న పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు మూవీ.. వాయిదా పడిన విషయం తెలిసిందే. సీజీ వర్క్ ఇంకా పెండింగ్ ఉండడంతో తప్పని పరిస్థితుల్లో మరోసారి పోస్ట్ పోన్ చేశారు. ట్రైలర్ రిలీజ్ చేసి విడుదల తేదీని అనౌన్స్ చేస్తామని చెప్పారు. కానీ ఆ డేట్ కోసం ఇంకా నిర్ణయానికి రాలేకపోతున్నారు. %ూశ్రీంశీ =ఝు౦% - పూజా హెగ్డే హెూమ్ సిక్ రెమెడీ ఏంటో తెలుసా? నిజానికి.. జూన్ 20న కుబేరా.. 27న కన్నప్ప రిలీజ్ లు ఉన్నాయి. ఆ తర్వాత డేట్.. జూలై 4. ఆ రోజే వీరమల్లు రిలీజ్ అవుతుందని రీసెంట్ గా టాక్ వినిపించింది. కానీ అది కూడా డౌటేనని ఇప్పుడు వార్తలు వస్తున్నాయి. అయితే జూలై 4న విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా విడుదల అవ్వాల్సి ఉంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా ఇప్పుడు చివరి దశలో ఉంది. దీంతో మూవీని వాయిదా వేసే ఆలోచనలో లేమని నిర్మాత నాగవంశీ రీసెంట్ గా తెలిపారు. ఒకవేళ పవన్ మూవీ డేట్ ఫిక్స్ అయితే అప్పుడు ఆలోచిస్తామని అన్నారు. కానీ వీరమల్లు.. జూలై 4న కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చినట్లు కనపడడం లేదు. %ూశ్రీంశీ =ఝు౦% - రష్మిక 2025లోనూ మ్యాజిక్ చేస్తుందా? అలా అని కింగ్ డమ్ రిలీజ్ కు లైన్ క్లియర్ అయిందనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఆ సినిమా ప్రమోషన్స్ ఇంకా స్టార్ట్ అవ్వలేదు. ఒక టీజర్, సాంగ్ తప్ప మరో కంటెంట్ ను రిలీజ్ చేయలేదు. జూలై4కు నెల కన్నా తక్కువ సమయం ఉంది. పాన్ ఇండియా మూవీ కనుక భారీ స్థాయిలో ప్రమోషన్స్ చేపట్టాల్సిందే. మరో ట్విస్ట్ ఏంటంటే.. అనిరుధ్ రవిచందర్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వర్క్ ను పూర్తి చేయలేదట. మరికొద్ది రోజుల్లో ఆయన కంప్లీట్ చేయనున్నారట. అయితే అన్ని అనుకున్నట్లు అయితే.. కింగ్ డమ్ వచ్చేయనుంది. కానీ కాస్త స్పీడ్ గా ప్రమోషన్స్ చేపట్టాలి. ఒకవేళ పోస్ట్ పోన్ అయితే.. నితిన్ తమ్ముడితో వచ్చేందుకు రెడీ అవుతున్నారని టాక్. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ అండ్ వర్క్స్ పూర్తి అయ్యాయని తెలుస్తోంది. దీంతో విజయ్ దేవరకొండ తప్పుకుంటే నితిన్ తమ్ముడు థియేటర్స్ లో సందడి చేయాలని చూస్తున్నారట. మొత్తానికి ఇప్పుడు జూలై 4వ తేదీన పవన్, విజయ్, నితిన్ లో ఎవరు వస్తారనేది క్లారిటీ లేదు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# 'కుబేర' హైప్‌కి కారణం తనేనా?

**తమిళ వెర్సటైల్ స్టార్ ధనుష్ హీరోగా నటించిన ఎమోషనల్ డ్రామా కుబేర.**


**తెలుగులో ధనుష్ నటించిన రెండవ సినిమా ఇది.**



తమిళ వెర్సటైల్ స్టార్ ధనుష్ హీరోగా నటించిన ఎమోషనల్ డ్రామా తెలుగులో ధనుష్ నటించిన రెండవ సినిమా ఇది. సెన్సిబుల్ మూవీస్‌తో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న శేఖర్ కమ్ముల ఈ మూవీని డైరెక్ట్ చేశారు. ఇందులో నేషనల్ క్రష్ రష్మిక హీరోయిన్‌గా నటించగా, కథకు కీలకమైన క్యారెక్టర్‌లో కింగ్ నాగార్జున నటించడం గమనార్హం. ఉత్తరాది మార్కెట్ కూడా దృష్టిలో పెట్టుకుని హిందీ నటులని కూడా కీలక పాత్రల కోసం తీసుకున్నారు. %ూశ్రీంశీ =ఝు౦% - పూజా హెగ్డే హెూమ్ సిక్ రెమెడీ ఏంటో తెలుసా? ఓ బిచ్చగాడికి ఓ అపర కోటశ్వరుడికి మధ్య సాగే సమరం నేపథ్యంలోనే ఈ సినిమా ఉంటుందని, బిచ్చగాడుగా ధనుష్, కోటీశ్వరుడిగా కింగ్ నాగార్జున నటిస్తున్నారని, వరిద్దరి క్యారెక్టర్స్ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ మూవీ ఈ నెల 20న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా ఐదు భాషల్లో రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ ప్రారంభించిన టీమ్ సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నారు. రష్మిక 2025లోనూ మ్యాజిక్ చేస్తుందా? అయితే సినిమా రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ సినిమాపై క్రేజ్ మరింతగా పెరుగుతూ వస్తోంది. మరో విశేషం ఏంటంటే ఈ సినిమా ఆంధ్రా హక్కులను భారీ మొత్తంలో కోట్ చేయడంతో తెలుగు రాష్ట్రాల్లో ఈ మూవీ థియేట్రికల్ బిజినెస్ రికార్డు స్థాయికి చేరుకునే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల కథనం. గతంలో ధనుష్ సినిమాలకు తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా హైప్ ఉండేది కాదు. కానీ కు మాత్రం విపరీతమైన హైప్ క్రియేట్ అవుతోంది. బోయపాటిని మలినేని కొట్టేలా ప్లాన్ చేసాడా! దీనికి ప్రధాన కారణం కింగ్ నాగార్జున అని తెలుస్తోంది. ఇందులో నాగార్జున కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. అదే ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో హైప్‌ని, బిజినెస్ పరంగా భారీ క్రేజ్‌ని క్రియేట్ చేసినట్టుగా తెలుస్తోంది. బిజినెస్ పరంగా భారీ క్రేజ్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ ఫలితం విషయంలో అక్కినేని అభిమానులు చాలా కన్ఫిడెంట్‌గా ఉన్నారట. దీనికి తోడు %-%రఘువరన్ బీటెక్%-%, సార్ వంటి సినిమాలతో ధనుష్ కూడా తెలుగులో మంచి మార్కెట్‌ని క్రియేట్ చేసుకోవడం, వీరిద్దరి స్టార్ ఇమేజ్‌కు శేఖర్ కమ్ముల క్రేజ్ కూడా తోడవ్వడంతో %కుబేర షూర్ షాట్ హిట్ అని అంతా ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతా అనుకున్నట్టుగా జరిగితే ఈ సినిమా వసూళ్ల పరంగా రికార్డులు సృష్టించడం ఖాయం అని ఇన్ సైడ్ టాక్. ప్రీ రిలీజ్ బజ్ పతాక స్థాయికి చేరిన ఈ మూవీ జన్ 20న అంతా ఆశించినట్టుగానే బ్లాక్ బస్టర్ అనిపించుకుంటుందా? అనేది వేచి చూడాల్సిందే.

# రష్మిక 2025లోనూ మ్యాజిక్ చేస్తుందా?

**ఇక ఇదే హవాని కొనసాగిస్తూ రష్మిక నంటించిన కూడా రూ.800 కోట్లు రాబట్టడం విశేషం.**






తెలుగులో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకున్న రష్మిక మందన్న గత ఏడాది వరుసగా భారీ బ్లాక్ బస్టర్లని దక్కించుకుని హీరోయిన్‌గా పాన్ ఇండియా సినిమాలతో సరికొత్త రికార్డుల్ని సొంతం చేసుకుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పాన్ ఇండియా మూవీ పుష్ప 2 వరల్డ్ వైడ్‌గా ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో అందరికి తెలిసిందే. వరల్డ్ వైడ్‌గా ఈ మూవీ దాదాపుగా రూ.1800 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించింది. పూజా హెగ్డే హెూమ్ సిక్ రెమెడీ ఏంటో తెలుసా? ఇక ఇదే హవాని కొనసాగిస్తూ రష్మిక నంటించిన కూడా రూ.800 కోట్లు రాబట్టడం విశేషం. విక్కీ కౌశల్ హీరోగా ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు నమోదు చేసి రష్మిక కెరీర్‌లో తిరుగులేని సినిమాగా నిలిచింది. ఈ రెండు పాన్ ఇండియా సక్సెస్‌ల తరువాత రష్మిక సికిందర్ తోనూ ఇదే ఫీట్‌ని రిపీట్ చేస్తుందని అంతా భావించారు కానీ అది జరగలేదు. సల్మాన్ ఖాన్ హీరోగా మురుగదాస్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచి షాక్ ఇచ్చింది. బోయపాటిని మలినేని కొట్టేలా ప్లాన్ చేసాడా! ఇదిలా ఉంవటే 2025లో నాలుగు క్రేజీ ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో ముందుగా రిలీజ్ అవుతున్న మూవీ. ధనుష్ హీరోగా నటించిన ఈ సినిమాలో నాగార్జున కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే అంచనాలు నెలకొన్న ఈ మూవీ జూన్ 20న పాన్ ఇండియా సినిమాగా భారీ స్థాయిలో ఐదు భాషల్లో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దీనిపై రష్మిక భారీ అంచనాలే పెట్టుకుంది. దీని తరువాత రష్మిక మరో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తోంది. అదే స్త్రీ, ముంజ్యా, స్త్రీ 2 వంటి బ్లాక్ బస్టర్లని అందించిన మడోక్ ఫిల్మ్స్ ఈ మూవీని నిర్మిస్తోంది. 'సూపర్ హీరో' చిత్రాలు.. అప్ కమింగ్ ప్రాజెక్టులు ఇవే.. అతీంద్రియ శక్తుల నేపథ్యంలో సాగే రొమాంటిక్ కామెడీ ఇది కు దర్శకత్వం వహించిన ఆదిత్య సర్పోట్దార్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ అయిన ఈ సినిమా స్త్రీ 2 తరహాలో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబడుతుందని బాలీవుడ్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీని దీపావళికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. కి సునీల్ నారంగ్ రాజీనామా వెనక ఏం జరిగింది? అయితే స్త్రీ 2, ముంజ్యా సినిమాల్లో కామెడీ, హారర్ ప్రధానంగా ప్రేక్షకుల్ని ఎట్రాక్ట్ చేసి ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలతో పాటు రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టడంతో ప్రధాన పాత్ర పోషించాయి. అయితే మాత్రం అలా కాదు అతీంద్రియ శక్తులని ప్రధానంగా చూపిస్తూ ఓ రొమాంటిక్ కామెటీ లవ్ డ్రామాగా తెరకెక్కుతోంది. హారర్ అంశాలు అంతగా లేని...స్త్రీ 2, ముంజ్యాల స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడం కష్టమనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. తాజా కామెంట్‌ల నేపథ్యంలో కుబేర, లతో ఈ ఏడాది రష్మక మళ్లీ మ్యాజిక్ చేస్తుందా? అన్నది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# రూ. 2400 బిస్కెట్స్ తింటూ ఎంజాయ్ చేస్తున్న టాలీవుడ్ హీరోయిన్





ఈ టైటిల్ చూసి ఒక్కసారి ఉలిక్కిపడి ఉంటారు. ఎంత స్టార్ హీరోయిన్ అయిన కూడా రూ. 2400 బిస్కెట్స్ అంటే గుండెల్లో రైళ్లు పరుగెత్తడం ఖాయం. అయితే ఈ ధర మనదేశంలో కాదులేండి. భారత్‌లో అత్యంత చవకైన ఆహార పదార్థంగా, ప్రతి ఇంట పిల్లలు, పెద్దలు అంత్యంత ఇష్టంగా తినే పార్లే జీ బిస్కెట్లు మన దేశంలో కేవలం లో 5 రూపాయలకు దొరుకుతాయి. అయితే బిస్కెట్ ప్యాకెట్ ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరిన గాజాలో 500 రెట్లు ఎక్కువగా రూ. 2,400కి పెరిగి అది కూడా అత్యంత కష్టంగా లభ్యమవుతున్నది. రీసెంట్‌గా ఓ వ్యక్తి పార్లేజీ బిస్కెట్ ప్యాకెట్‌ను 24 యూరోలకు పైగా(రూ. 2,342) చెల్లించి కొన్నానని తెలిపాడు. ఇప్పుడు అదే బిస్కెట్‌ని పూజా హెగ్డే తింటుంది. తాజాగా విహార యాత్రలో ఉన్న ఈ ముద్దుగుమ్మ పార్లేజీ బిస్కెట్స్ తింటూ కనిపించింది. తాజాగా ఈ భామ చిన్ననాటి జ్ఞాపకాలు షేర్ చేస్తూ పార్లేజీ బిస్కెట్స్ ముంచుకొని తింటున్న వీడియో షేర్ చేసింది. చిన్నతనాన్ని గుర్తుచేసుకుంటున్నా అంటూ పూజా షేర్ చేసిన ఈ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ అమ్మడికి పార్టెజీ బిస్కెట్స్ అంత ఇష్టమా అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. పూజా హెగ్గే కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ తదితర తెలుగు స్టార్ నటులందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. కానీ దురదృష్టం కొద్ది గత మూడు సంవత్సరాలుగా పూజా హెగ్డే ఒక్క తెలుగు సినిమాలో కూడా నటించలేదు. వరుసగా హిట్ సినిమాలు, బ్లాక్ బస్టర్లు ఇచ్చిన ఆ నటి ఇప్పుడు చేతిలో ఒక్క తెలుగు సినిమా కూడా లేదు! ఇటీవలే సూర్య హీరోగా నటించిన రెట్రో సినిమాలో హీరోయిన్ గా నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో పేక్షకులను ఆకట్టుకోలేక పోయింది.దీంతో పూజా హెగ్డేకి నిరాశే ఎదురైంది. పూజా హెగ్డే హీరోయిన్ గా చేసిన రాధేశ్యామ్, బీస్ట్, ఆచార్య, సిర్కస్, కిసీ కా భాయ్ కిసీ కి జాన్, దేవా రీసెంట్ గా వచ్చిన రెట్రో ఇలా వచ్చిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరచడంతో ఈ అమ్మడి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న జననాయగన్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పూర్తయ్యింది. ఈ చిత్రం విజయం సాధిస్తే పూజా నిలబడుతుంది. లేదంటే ఈ అమ్మడి పరిస్థితి దారుణం అంటున్నారు నెటిజన్స్.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com